హైద్రాబాద్‌లో ఈనాంలరద్దు
రైతు ఋణవిమోచనబిల్లు
లపై శాసనసభ చర్చ
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

అన్నిహైస్కూళ్లలోనూ దేశ
రక్షణ సహాయదళాల నిర్మా
ణం:విద్యామంత్రి ప్రకటన
—4 వ పేజీ

THE ANDHRA PATRIKA · MADRAS. సంపుటం 41. సంచిక 139 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 21-8-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

'ప్రభుత్వం తయారుచేసిన నీరా విధానం స్వయంపోషకం కాదు'

జెట్‌విమానాలు, టాంకుల నిర్మాణానికి కృషి

రోల్స్‌రాయిస్ కంపెనీతో చర్చలకై లండన్‌కు శ్రీ వెల్లోడీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 19: లండన్‌లో రోల్స్‌రాయిస్ కంపెనీవారితోను, వేలంద్సు కంపెనీతోను జెట్ విమానం నిర్మాణ కర్మాగారాన్ని, టాంకులను నిర్మించే కర్మాగారాన్ని ఇండియా ప్రభుత్వం తరఫున నిర్మించడాన్ని గూర్చి మంతనాలు జరపడానికి, ఇంకా రక్షణశాఖ తాలూకు ఇతరకార్యకలాపాలను పరిశీలించడానికి భారత రక్షణశాఖ కార్యదర్శి వెల్లోడీగారు రేపుబొంబాయి మీదుగా లండన్‌కు బయలు దేరి పోతున్నారు.

రోల్స్ రాయిస్ కంపెనీవారు జెట్ విమానాలను నిర్మించే కర్మాగారాన్ని గురించి అప్పజే భారత ప్రభుత్వానికి తమ ప్రతుపు విపేదిక సమర్పించివున్నారు. వేలంద్సువారు టాంకుల కర్మాగారాన్ని కడతామని భారతప్రభుత్వం వారిదగ్గరకు వస్తున్నారు. అన్ని వ్యవహారాలను రక్షణ శాఖ కార్యదర్శి వెల్లోడి లండన్‌లో వుండే 2 వారాల్లోను పరిశీలిస్తారు.

ఇంతేగాక శ్రీవెల్లోడి ఈసందర్భంలోనే కొన్ని రక్షణ కేంద్రాలకు, విమాన శిక్షణ కేంద్రాలకు అవసరమైన యంత్రాదిక సామగ్రిని సమకూర్చడం చేయడానికిగూడా ప్రయత్నాలు చేస్తారు. ఈ 2 రకాల శిక్షణను ఇవ్వడం లోను ఇండియా అన్ని విషయాల్లోను స్వయంపోషకంగా ఉండాలని భారత ప్రభుత్వం వారు వాంఛిస్తున్నారు. అట్లాగే పదాతిబలం విషయంలో గూడా స్వయంపోషకం కావాలన్నదే ఇండియా ప్రభుత్వం ఆశయం. ఏమైనా 1954 తర్వాత శిక్షణకోసం భారతీయ సైనికాధికారులను విదేశాలకు పంపించవలసిన అవసరం లేకుండా చెయ్యాలనే ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నది.

పోతే దేశంలో రక్షణ పరిశ్రమలను గూడా విరివిగా స్థాపించాలని ప్రభుత్వం ఆశిస్తున్నది. అందుకోసం ఇందుకోసంఅయిన పథకాలను పరిశీలించి సవ్యాసవ్యతలను నిర్ణయించేందుకుగాను విదేశాలనుంచి ప్రసిద్ధులయిన నిపుణులను గూడా ఆహ్వానించడానికి యత్నాలు చేస్తున్నది. ఈ అన్ని వ్యవహారాలను గూర్చిన్నీ శ్రీ వెల్లోడి లండన్‌లో వుండగా వ్యవహరించేస్తారు.

శ్రీ వెల్లోడి లండన్‌కు వెళ్లిన అనంతరం ఆయన స్థానంలో శ్రీ బి. ఘోష్ తాత్కాలికంగా రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేస్తారు.

న్యూయార్క్, ఆగస్టు 19: విక్ష్య రాజ్యసమితి 1953 సం. బడ్జెటు 468213 పౌండ్ల విలువగల డాలర్లుగా అంచనాలను కార్యదర్శి డాగ్ హేమర్ షాల్డ్ వేసి వెల్లడిచేశారు. మొత్తంకన్నా ఒక మిలియన్ డాలర్లు తక్కువగా వుంది.

బాంకు అవార్డుపై ప్రభుత్వ నిర్ణయం

నేడోరేపో జరిగేసూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 20: బాంకు అవార్డు విషయంలో ప్రభుత్వ నిర్ణయం ఈవారాంతాన జరుగవచ్చునని తెలిసింది.

బాంకు ఉద్యోగులు త్రిబ్యునల్ జీతాలు తగ్గించాలన్నందున వారి అవార్డును మార్చాలని కోరుతున్నారు. ఉద్యోగులు ఎక్కువజీతాలు కోరుతున్నందున తమకు ఇంకా అనుకూలంగా అవార్డును మార్చాలని బాంకుల వారు కోరుతున్నారు. అందుచేత బాంకులపోషణనుబట్టి జీతాలు ఇచ్చే పద్ధతిని అవార్డును అమలు జరిపించాలని ఒక అభిప్రాయం వుంది. దాని సరిచి బాంకులను వర్గీకరించటం జరగవచ్చు. (స్వ. వి.)

అయినా అమలుజరుగుతుందని ఉప ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి ప్రకటన

సేకరణ పంపిణీలను పంచాయతీలకు అప్పగించేదిలేదని స్పష్టీకరణ

కర్నూలు, ఆగస్టు 19: ఇదివరకుఅనుకొన్నట్లు ప్రభుత్వ 'నీరా' ప్రణాళిక స్వయంపోషకంగా ఉండదని ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు యీవేళ సాయంకాలం ఇక్కడి అన్నారు. అయినా యీ ప్రణాళికను అమలుజరపడం వల్ల మాజీ నీతిపరివారి నిరుద్యోగసమస్య తగ్గుతుంది గనుక ప్రభుత్వం దాన్ని అమలుజరుపుతుందని కూడా ఆయన చెప్పారు.

ఈ విషయం గురించి ఉపముఖ్యమంత్రి ఇంకా యిలా చెప్పారు:

"నీరాను దుర్వినియోగ పరిచే ప్రమాదాన్ని నివారించడంలో అనేక చిక్కులున్నవి. కనుక ఇంతకు పూర్వం అనుకొన్నట్లు నీరాసేకరణ, పంపిణీ కార్యక్రమాలను సహకార సంఘాలకుగాని గ్రామ పంచాయతీలకుగాని ప్రభుత్వం అప్పగించదు. అలా కాకుండా, తయారుచేసిన 'నీరా'సంతిటినీ సేకరణ పంపిణీ కేంద్రాలకు తీసుకురావలసిందిగా గీతి పనివారిని ఆదేశిస్తారు. ఇటువంటి కేంద్రాలు అయిదేళ్లు పైబడ్డకు ఒకటి చొప్పున ఉంటవి. ఈ కేంద్రాలే బెల్లం తయారుచేస్తవి.

"నీరా త్వరగా పులిసిపోయే కారణంవల్ల, చవకగా వచ్చే చెరకు బెల్లం పోటీకి తాటిబెల్లం నిలబడవలసి వుంటుంది. కనుకనూ ఈ 'నీరా' ప్రణాళికవల్ల ప్రభుత్వానికి బహుశా 'చాలా' నష్టం రావచ్చు." (పి. టి. ఐ)

ఈ విషయం గురించి ఉపముఖ్యమంత్రి ఇంకా యిలా చెప్పారు:

"నీరాను దుర్వినియోగ పరిచే ప్రమాదాన్ని నివారించడంలో అనేక చిక్కులున్నవి. కనుక ఇంతకు పూర్వం అనుకొన్నట్లు నీరాసేకరణ, పంపిణీ కార్యక్రమాలను సహకార సంఘాలకుగాని గ్రామ పంచాయతీలకుగాని ప్రభుత్వం అప్పగించదు. అలా కాకుండా, తయారుచేసిన 'నీరా'సంతిటినీ సేకరణ పంపిణీ కేంద్రాలకు తీసుకురావలసిందిగా గీతి పనివారిని ఆదేశిస్తారు. ఇటువంటి కేంద్రాలు అయిదేళ్లకు ఒకటి చొప్పున ఉంటవి. ఈ కేంద్రాలే బెల్లం తయారుచేస్తవి.

"నీరా త్వరగా పులిసిపోయే కారణంవల్ల, చవకగా వచ్చే చెరకు బెల్లం పోటీకి తాటిబెల్లం నిలబడవలసి వుంటుంది. కనుకనూ ఈ 'నీరా' ప్రణాళికవల్ల ప్రభుత్వానికి బహుశా 'చాలా' నష్టం రావచ్చు." (పి. టి. ఐ)

"విశాలాంధ్ర" కర్నూలులో చర్చలు

కర్నూలు, ఆగస్టు 20: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘానికి సమర్పించవలసిన విజ్ఞప్తులపై సాధారణ చర్చలు ఈ వేళ ప్రారంభమైనవి. ఆ సంఘం ఇక్కడికి సెప్టెంబరు ఆరవ తేదీన వస్తుందనుకొంటున్నారు. తీసుకొనవలసిన సాక్ష్యాలను నిర్ణయించడానికిగాను ఆ కమిషన్‌కు పొందిన కొంతమంది ఒక రోజునుండు ఇక్కడికి వస్తారు.

చైనా ప్రధానితో అట్లీ దీర్ఘమంతనాలు

భారత రాయబారితో అంతరంగిక సంభాషణలు

పెకింగ్, ఆగస్టు 20: ప్రస్తుతం ఇక్కడ వున్న బ్రిటిషు లేబర్ పార్టీ నాయకుడు క్లిమెంట్ అట్లీ ప్రధాని చౌఎన్‌లైతో చాలాసార్లు దీర్ఘ సమావేశాలు జరిపారు.

ఇక్కడి భారత రాయబారితో కూడా రెండుసార్లు అంతరంగికంగా సంభాషించారు.

బ్రిటిషు లేబర్ పార్టీ ప్రతినిధివర్గ గౌరవార్థం ఈ వారం జరిగిన పత్కారాలలో సభలలో చైనా ప్రధాని భారతప్రభుత్వ విధానాలయెడ చాలా గౌరవభావం వెల్లడించారు. న్యూఢిల్లీ రంగూన్‌లలో రూపొందిన అంతర్జాతీయ విధాన సిద్ధాంతాలయిదింటినీ చైనా, భారతదేశాలు రెండూ ఆమోదించినవనే విషయాన్ని ఆయన పదే పదే ప్రస్తావించాడు. ఏదో ఒక సందర్భంలో చైనావారు ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థ ఏర్పాటును గురించి కూడా ప్రస్తావించే వుంటారని అనుకోబడుతోంది.

కాని అట్లీ రెండు ప్రసంగాలలో ఎక్కడా వర్తమాన రాజకీయ సమస్యలగురించి ప్రస్తావించకుండా వూరుకొన్నారు.

ప్రభుత్వోద్యోగ నియమాల సవరణ

కర్నూలు, ఆగస్టు 20: ఆంధ్ర ప్రభుత్వోద్యోగాలలో అభ్యర్థులను నియమించే టప్పుడు వర్తించే సవరించబడిన నిబంధనల ప్రకారం, నేరుగా ప్రభుత్వోద్యోగాలలో చేరదలుచుకునే వ్యక్తులందరికీ విధిగా తెలుగు తెలిసి ఉండాలి. తెలుగురాని వారెవరూ ఏ రకం ప్రభుత్వోద్యోగానికీ అర్హులుకారు. ఈ సంవత్సరం జూన్ నెల నుంచీ యీ కొత్త నిబంధన అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారు. అభ్యర్థుల మాతృభాష తెలుగు అయినా, లేదా అభ్యర్థులు స్కూల్ ఫైనల్ సర్టిఫికేట్‌లో వారికి తెలుగు తెలిసినట్లు ఉండాలి. ఇట్టి వారికి తెలుగు తెలిసినట్లు పరిగణిస్తారు.

దేశవ్యాప్తంగా జాతీయ విస్తరణ కార్యక్రమం

ఆంధ్ర, హైద్రాబాదులకు కలసి 12 బ్లాకులు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా మరి 241 జాతీయ విస్తరణ కార్యక్రమ క్షేత్రాలను ప్రారంభించడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించింది. వీటిలో ఆంధ్ర రాష్ట్రానికి 5 బ్లాకులూ, హైదరాబాద్‌కు 7 బ్లాకులూ మద్రాసుకు 20 బ్లాకులూ ఏర్పాటుచేయడానికి నిర్ణయమైంది.

ఇదివరకే ప్రారంభమైనజాతీయ విస్తరణ ప్రణాళికలు ఇప్పుడు 16.87 మిలియన్‌ల జనాభాగల 24,100 గ్రామాలలో అమలుజరుగుతున్నాయి.

ఈ ఏటికి ఆమోదించబడిన బ్లాకులు యీ క్రింది రాష్ట్రాలలో ప్రారంభించబడుతవి. ఆంధ్ర 5, హైదరాబాదు 7, మద్రాసు 20, తిరుచ్చి 5, మైసూరు 7, అస్సాం 5, బీహార్ 2, బొంబాయి 22, మధ్యప్రదేశ్ 44, ఒరిస్సా 12, పంజాబ్ 8, ఉత్తర ప్రదేశ్ 80, పశ్చిమబెంగాల్ 10, మధ్యభారత్ 7, పెప్సూ 6, రాజస్థాన్ 15, సౌరాష్ట్ర 3, భోపాల్ 3, హిమాచలప్రదేశ్ 4, కచ్ 1, మణిపూర్ 8, వింధ్యప్రదేశ్ 8.

పోతే, వీటిలో ప్రారంభి పథకాలుగా అమలుజరుపుతారు, వీటికి పోర్టు ధార్మికసంస్థ సహాయం చేస్తుంది. ఇవి హైదరాబాద్, బీహారు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, మధ్యభారత్, మైసూర్, పెప్సూ, తిరుచ్చి, భోపాల్, హి. ప్రదేశ్, వింధ్యప్రదేశ్ లలో ప్రారంభిస్తారు.

దేశం మొత్తంమీద కమ్యూనిటీ ప్రాజెక్టులూ, జాతీయవిస్తరణ ప్రణాళికలూ కలిసి 471 బ్లాకుల లో అంటే 8 కోట్ల 88 లక్షల జనాభాగల 48,750 గ్రామాలలో అమలుజరుగుతున్నాయి.

ఇప్పుడు ఈ ఏటికి ప్రారంభించే కొత్త ప్రణాళికలు కలిసితే 712 బ్లాకులు- అంటే 5 కోట్ల 56 లక్షల జనాభాగల 72,850 గ్రామాలలో అమలుజరుగుతవన్నమాట.

గ్రామీణ ప్రజలో చాలగోపంతూ అంటే 7 కోట్ల 40 లక్షల జనాభాకు యీ ప్రణాళికలు అందుబాటు కావాలని మొదటి పంచవర్షప్రణాళిక నిర్ణయించిన ప్రకారం ఇప్పటికి 5 కోట్ల 56 లక్షల జనాభాకు వర్తించే ప్రణాళికలు యీ ఏటితో అమలులోకి వచ్చాయి.

తటస్థ పరిశీలనపై ఢిల్లీలో 24-వ చర్చలు

ప్రతినిధుల నియామకం: ఇండియా ధోరణి డొంకతిరుగుడుగా వున్నదనిలిస్బన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 19: పోర్చుగీసు ఇండియాలోని పరిస్థితుల పరిశీలనకు నిష్పాక్షిక సంఘం నెలకొల్పే విషయమై ఇండియా పోర్చుగీసు ప్రభుత్వాలమధ్య ఆగస్టు 24 వ తేదీన ఢిల్లీలో చర్చలు ప్రారంభించాలని భారతప్రభుత్వం నేడు పోర్చుగీసుకు తెలియపరచింది. నేటిమధ్యాహ్నం ఢిల్లీలోని పోర్చుగీసుమంత్రి డా॥ గారిన్‌కు ఈవిషయం తెలియపరుస్తూ అందజేసిన లేఖలో, ఇతఃపూర్వంనుండి తామువ్యక్తపరుస్తూ వచ్చిన అభిప్రాయాలను భారతప్రభుత్వం పునరుద్ఘాటించింది.

14 వ తేదీన భారత ప్రభుత్వం వ్రాసిన లేఖఅస్పష్టంగానూసందిగ్ధంగా ఉన్నదన్న పోర్చుగీసు వ్యాఖ్యను భారత ప్రభుత్వం తిరస్కరించింది.

24 తేదీన జరిగే చర్చలలో భారత ప్రభుత్వం తరఫున విదేశ వ్యవహారాల శాఖ సెక్రటరీ జనరల్ ఎస్. ఆర్. పి శ్రీ, కార్యదర్శి ఆర్. కె. నెహ్రూలు ప్రతినిధులుగా నియమించబడినారనీ, విదేశ వ్యవహారాల శాఖ ఉన్నతోద్యోగులు వీరికి సహాయకులుగా వ్యవహరిస్తారనీ భారత ప్రభుత్వం ఈ లేఖ ద్వారా తెలియపరచింది.

పోతే, పోర్చుగల్ తరఫున ఢిల్లీలోని పోర్చుగీసు మంత్రి డా॥ వాస్కో గారిన్, ప్రతినిధి కార్యాలయ సలహాదారు డా॥ ఆల్వలో లోరిరిలోలు నియమించబడినారనీ, పోర్చుగల్ నుండి మరొక ఉద్యోగి రాగలడనీ పాఠకులకు విదిత మే.

24 వ ఢిల్లీలో జరిగే ప్రతినిధుల సమావేశంలో, ఇన్నాళ్ళూ ఇండియా పోర్చుగల్‌ల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలూ, ప్రతిపాదనలూ, వాటికి జవాబులు మొదలైనవి అన్నీ పరిశీలించబడుతవి. ఇండియాగాని, పోర్చుగల్‌గాని కొత్త ప్రతిపాదనలుచేస్తే వాటినిగూడా ప్రతినిధులు పరిశీలిస్తారు.

నేడు ఇండియా పంపిన లేఖ 17 వ తేదీ పోర్చుగల్ లేఖకు జవాబు.

ఇరుపక్షాలకూ అంగీకారం కుదిరిన సూత్రాలను అమలుజరపడంపట్ల ఇండియా-కుగల ఆకాంక్షను నిదర్శనంగా యీ సమాధానం వెంటనే అందచేయడమయినదనీ, దీనికి పోర్చుగల్ అంగీకరించగలదని ఆశించబడుతున్నదనీ భా

(3 వ పేజీ చూడుడు)

కొరియా, ఇండోచైనా యుద్ధ విరమణ

విధిలేక అమెరికాసమ్మతి ఐసెన్ హోవర్ ప్రకటన

స్ప్రింగ్‌ఫీల్డ్, ఆగస్టు 20: కొరియా, ఇండోచైనాలలో పర్యవసానాలు (అంటే యుద్ధాల విరమణ అమెరికాకు తృప్తిగా లేవనీ, కాని పరిస్థితులన్నిటినీ తాము వాటికి ఒప్పుకోవలసివచ్చిందనీ అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ అన్నారు.

కొరియాయుద్ధం ఘోరభయంకర త్యాగంగాపరిణమించిందనీ, సైనిక విజయావకాశం దూపు మేరలో కనిపించని పరిస్థితిలో, యుద్ధం కొనసాగించటానికి వ్యాపిరము లేమేలని భావించబడిందనీ, అందుకనే తృప్తిగా లేకపోయినా దానికి ఒప్పుకొన్నామనీ ఆయనన్నారు.

తెరిఖోల్ అత్యాచారాలపై పోర్చుగల్‌కు భారత ప్రభుత్వ తీవ్ర అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20: తెరిఖోల్ కోటలోని నిరాయుధులైన సత్యాగ్రహ వలంటీర్లపై పోర్చుగీసు సైనికులు కాల్పులు జరిపి, ఒక వలంటీరును వధించి చాలామందిని గాయపరచినందుకు భారతప్రభుత్వం నేడు పోర్చుగీసు ప్రభుత్వానికి తీవ్ర అధిక్షేపణ తెలిపింది.

నేడు ఢిల్లీలోని పోర్చుగీసు మంత్రి డా॥ గారిన్‌కి అందచేసిన ఒక లేఖలో, ఇరుప్రభుత్వాల మధ్య ఒకపక్క సంప్రతింపులకు సన్నాహాలు జరుగుతున్న ఈ సమయంలో, పోర్చుగల్ ఇట్టి దౌర్జన్యాలకు పూనుకోవటం శోచనీయమనీ, శాంతియుత సత్యాగ్రహాలపై ఇట్టి దౌర్జన్యాలు చేయడంవల్ల ముందుముందు విషమ ఫలితాలకు దోహదం జరుగుతుందనీ భారత ప్రభుత్వం పేర్కొన్నది. తెరిఖోల్ కోటలోని వలంటీర్ల వద్ద నాటుబాంబులు ఉన్నట్లుగా విదేశ పత్రికా విలేఖరులకు పోర్చుగీసు పోలీసు దళాధిపతి చూపినట్లుగా వచ్చిన వార్తలను ఖండిస్తూ, వలంటీర్లందరినీ పరిమార్చులోనే బొంబాయి పోలీసులు తమకి చేసి పడినారనీ, వలంటీర్లవద్ద జండాలు మినహా ఇంకేమీలేవని విదేశ విలేఖరులు కూడా చూశారనీ, దీన్ని బట్టి, అసత్యరంగా కాల్పులు జరపడాన్ని సమర్థించుకోడానికే పోర్చుగీసు పోలీసు అధిపతి పై ఆరోపణలు చేశాడని భావించబడుతున్నదనీకూడా భారత ప్రభుత్వం తెలియచేసింది.

దామన్‌నుండి, ఒక ఓడలో ఆయుధాలూ, మందుగుండు సామగ్రీతో గోవాకు ఉరికించారని కూడా దామన్‌లో ప్రభుత్వం వశపరచుకున్న ఆహార ధాన్యాలనుకూడా గోవాకు పంపుతున్నారనీ, ఇది కాక బర్మా బియ్యం అమెరికా, బ్రిటనుల నుండి మూసం డబ్బాలూ, పాకిస్థాన్‌నుండి 250 పశువులూ ఇటీవలే గోవాకు చేరవేశారట.

గోవా రాజధాని పాంజీంలో 50 మంది సత్యాగ్రహులను గుడారాలలో ఉంచి, వాటికి ముళ్లతీగెలు కంచెవేసి, గట్టిగా పైనికులను కాపలా పెట్టారట. మరికొందరు వలంటీర్లని మార్మగోవా సమీపాన వున్న కూప్పాకా జైలులో ఉంచారట.

అలాగే గోవాండకదళి అధ్యక్షుడు విశ్వనాథలవండే నేడు బొంబాయిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వాంఛించే వారందరూ గోవా విమోచనోద్యమంలో చేరాలని విజ్ఞప్తి చేశారు.

పెల్వాసాను తాము విముక్తిచేశాక, స్థానిక ప్రజాప్రతినిధులను సమావేశపరచి, పెల్వాసా పరిపాలనను ప్రజాప్రతినిధులకే అప్పగించి వేశామని ఆయన చెప్పారు.

గోవా ఉద్యమంలో భారతీయులు పాల్గొని గోవాలోకి వెళ్లరాదని భారత ప్రభుత్వం చేసిన నిర్ణయం మార్చుకోవాలని కోరుతూ ప్రజా సోషలిస్టు నాయకుడు ఎస్. జి. గోరే కమ్యూనిస్టు నాయకుడు ఎస్. ఎ. డాంగే, బొంబాయి ప్రదేశ్ జనసంఘ కార్యదర్శి ఎం. పి. మహాజనగార్లు ప్రకటన చేశారు.

గోవా సరిహద్దున సైనిక బందోబస్తు

బొంబాయి, ఆగస్టు 20: కార్వారు గోవా సరిహద్దులు పొడుగునా పోర్చుగీసు అధికారులు సైనిక బందోబస్తు చేస్తున్నారనీ, కనకోవాలోని నీగ్రో సైనికులను సరిహద్దు ప్రాంతాలలోని పంతేలకు సమీప కోసలపుంచారనీ, కనకోలాలో 25 మంది పోర్చుగీసు సయినికులను ఉంచారనీ, అక్కడి మరతుపాకులూ, రైఫిళ్లూ మొదలైన ఆయుధాలు ఉంచారనీ ఇక్కడికి వార్తలు వచ్చాయి. అంజెద్వీపంలో 50 మందిఆఫ్రికను సయినికు లున్నారట.

న్యూగినీపై ఇండోనీషియాకు ఎట్టిహక్కు లేదట

వలసరాజ్యాధికారాన్ని వదులుకోడానికి నిరాకరిస్తూ డచ్చి ప్రకటన

హేగ్, ఆగస్టు 19: డచ్చి న్యూగినీపై ఇండోనీషియాకు ఎట్టి హక్కు లేదని నెదర్లాండ్స్ ప్రభుత్వం వారు నేడు ప్రకటించారు.

న్యూఫౌండ్‌లాండ్, కానే దీవులపై ఏ విధంగా ఇండోనీషియాకు హక్కులేదో అదే విధంగా ఈగినీ విషయంలోకూడా వారికెట్టి హక్కులేదనీ, కనుక తాము దీనిపై తమ సార్వభౌమత్వాన్ని వదులుకోనే ప్రసక్తి లేదనీ వారు ప్రకటించారు. ఇండోనీషియా అవలంబించిన దృక్పథం వల్లనే ఈ విషయమై సంప్రతింపులు దుస్సాధ్యమైనవనీ, జాతి, భాష, మతం, ఆచార వ్యవహారాలు ఇనినిబట్టి కూడా గినీకీ, ఇండోనీషియాకూ సాపత్యం లేదని కూడా ఆ ప్రకటనలో తెలిపారు.

కొలంబో రాజ్యాలకు ఇండోనీషియా విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 19: పశ్చిమ సాధారణ సభలో పశ్చిమ ఇరియన్ (పశ్చిమ న్యూగినీని ఇండోనీషియన్లు ఈ విధంగా పిలుస్తారు) ప్రశ్నా చర్చకు వచ్చినప్పుడు తమకు మద్దతు ఇవ్వవలసిందిగా ఇండోనీషియా కొలంబో రాజ్యాలలో మిగతా వాటిని నాలుగింటినీ, అనగా బర్మా, ఇండియా, సిలోన్, పాకిస్థాన్లను, కోరినట్లు తెలిసింది.

సమితి సమావేశంలో ఇండోనీషియా ప్రతినిధి వర్గానికి నాయకుడుగా వ్యవహరించేందుకు న్యూయార్క్ వెడుతున్న డాక్టర్ అబుహనీఫా ఇవ్వాళ ఇక్కడ యీ విషయం వెల్లడించారు.

ఈ విషయంలో ఇండియాపై తాము చాలా ఆశిపెట్టుకొన్నారనీ, ప్రధాని నెహ్రూకు అప్పుడే తమ కోరికను తెలిపారనీ ఆయన చెప్పారు. భారత విదేశాంగ వ్యవహారాలశాఖ నుంచి తమకొక లేఖ వచ్చిందని ఆయన అన్నారుగాని, అందులోని అంశాలేమిటో తెలుపలేదు.

ఈ విషయంలో ఆస్ట్రేలియా నెదర్లాండ్స్‌ను బలపరుస్తుందని కనీ చెప్పినట్లు ప్రచురితమైనవార్త నిజమేఅయితే, 'దురదృష్టం' అని తప్పదానిని గురించి మరేమీ అనజాలమనీ, ఏమైనా తాము ఆస్ట్రేలియాను స్నేహ

(3 వ పేజీ చూడుడు)

గుంటూరులో కేంద్ర ఆయుర్వేద కళాశాల

స్థాపించాలని ఆయుర్వేద కమిటీ శిఫార్సు

విజయవాడ, ఆగస్టు 19: గుంటూరులో కేంద్ర ఆయుర్వేద కళాశాలను, విజయవాడ, భీమవరం, తిరుపతిలో ఆయుర్వేద కళాశాలలను స్థాపించాలని ఆయుర్వేద విచారణ సంఘం తమ నివేదికలో శిఫార్సుచేసినట్లు తెలుస్తున్నది.

విదేశాలకు 525 కోట్ల డాలర్ల సహాయం

బిల్లుకు అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం: భారతదేశానికి 6 కోట్ల కేటాయింపు

వాషింగ్టన్, ఆగస్టు 19: ప్రపంచదేశాల ఆర్థిక, సైనిక సహాయాల నిమిత్తమై 525 కోట్ల డాలర్లను మంజూరు చేసే బిల్లును అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించింది. ఇది 1955 సంవత్సరం తొలి అర్థభాగం వరకు వినియోగించబడుతుంది. ప్రెసిడెంట్ ఐజన్‌హోవర్ కోరిన మొత్తానికంటె యీ మొత్తం సుమారు 80 కోట్లుతక్కువ.

ఈ బిల్లుకు 188 మంది అనుకూలంగా 77 మంది ప్రతికూలంగా ప్రతినిధుల సభలో ఓటు చేశారు. సెనేటుకూడా దీన్ని పాస్ చేసి, ప్రెసిడెంటు సంతకం కోసం పంపించింది.

అభివృద్ధి ఆర్థిక సహాయంగా ఇందులో 18 కోట్ల 45 లక్షల డాలర్లు ప్రత్యేకించబడ్డాయి. ఇందులో 11 కోట్ల 50 లక్షల డాలర్లు సమీపప్రాచ్య ఆఫ్రికాలకోసం, 6 కోట్ల 5 లక్షల డాలర్లు భారతదేశంకోసం, 90 లక్షల డాలర్లు బొలీవియాకోసం మంజూరు చేయబడ్డాయి.

బాగా అభివృద్ధికాని ప్రాంతాల పారతిక సహాయంకోసం ప్రభుత్వ చతుస్సూత్ర కార్యక్రమం క్రింద 10 కోట్ల 50 లక్షల డాలర్ల సహాయం కూడా ఇందులో చేర్చబడింది.

ఇజ్రాయల్‌చే జోర్డాన్ అతిక్రమణ

కెయిరో, ఆగస్టు 19: జోర్డాన్‌లో హెబ్రాన్ ప్రాంతాన్ని ఇజ్రాయల్ సైనికులు అతిక్రమించినట్లు, కొంత పోరాటం జరిగి అనంతరం వెనక్కు తిరిగిపోయినట్లు జోర్డాను ప్రభుత్వ వార్తా శాఖవారు ప్రకటించారు.

ఈనాం రైతుల రక్షణ ఆర్డినెన్సు గత అక్టోబరునుంచి అమలు

—రాష్ట్రపతి అనుమతికి అభ్యర్థన

కర్నూలు, ఆగస్టు 20: ఈనాం రైతులను పొలాలనుంచి వెళ్ళగొట్టే పీడ లేకుండా వారికి రక్షణకలిపించడానికి [illegible] ఆర్డినెన్సును అమలుజరపడానికి అనుమతించవలసిందిగా రాష్ట్రపతిని [illegible] అర్థించింది.

రెవిన్యూమంత్రి కోటిరెడ్డిగార్లు యీవేళ [illegible] 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధికి చెప్పారు. ఇదివరకే ప్రకటించిన [illegible] అంశాలలో పాటు. 1953 అక్టోబరునుంచి అనగా ఆంధ్రరా[illegible] అమలులో కివచ్చినట్లు పరిగణించబడే అవకాశం [illegible] రెవిన్యూమంత్రి చెప్పారు.

ఈ ఆర్డినెన్సు అమలు[illegible] రాష్ట్రపతికి ఆంధ్ర ప్రభుత్వం విన్న దరఖాస్తుచే[illegible] అన్నారు. స్వ. వి.

నేడే చూడండి!

పక్షిరాజావారి
అగ్గిరాముడు
దర్శకుడు: యస్.యం.శ్రీరాములు నాయుడు

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ శ్రావణ బ॥ అష్టమి 1954 సం॥ ఆగస్టు 21 శనివారం

శ్రీ॥ అష్టమి 21-19కృ తి 19-54 వర్జ్యం 8-35 ల 10-5 కు. శ్రీ కృష్ణజయంతి.

బ॥ నవమి ఆగస్టు 22 ఆదివారం

ఆ॥ నవమి 19-31 రోహి 18-51 వర్జ్యం 11-12 ల 12-44 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరించిని పరవరి
యప్రియము తన మనమందున తగుదా
వారుంబ నవివేకులనికి నరాలనము
పరమధర్మపథమంబెల్లన్-(మహాభారతము)

శ్రీ జయ సం॥ శ్రావణ బ॥ అష్టమి

శనివారం

పోర్చుగల్ ధోరణి

తమ స్థావరాలలో చెలరేగుతున్న అశాంత పరిస్థితులను తటస్థ పరిశీలకులచేత పరిశీలింపచేయించాలని పోర్చుగీస్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపై చర్చలకు భారత ప్రభుత్వం ఆమోదించింది. పోర్చుగీస్ పాలకుల నిరంకుశ ధోరణే, అక్కడి ప్రస్తుతం ఏర్పడిన కల్లోల మంతటికీ కారణమన్న సంగతి భారత ప్రభుత్వానికి తెలియనిదికాదు. స్థావరాలకు వెలుపల, లోపల కూడా విలేనోద్యమ శక్తుల విజృంభణ ఫలితంగా ఇక అక్కడి తమ వలస రాజ్యాధిపత్యానికి తిలోదకాలు ఇవ్వక తప్పదనే భయంతోనే ప్రజల "యుద్ధ" నన్నాహాలుచేసి ప్రజలపై హింసాకాండకు ఉపక్రమించింది పోర్చుగీస్ అధికారులేనన్న విషయంకూడా భారత ప్రభుత్వానికి తెలియనిదికాదు. పరిస్థితులు మితిమీరిపోయే పక్షంలో భూదగ్ధవిధానాన్ని అమలు జరిపి, సర్వనాశనం చేయందే స్థావరాలనుంచి తాము కదిలేది లేదని డయ్యూ పరిపాలనాధిపతి చేసిన బెదిరింపు సైతం ఒక్క భారతప్రభుత్వానికేగాక బాహ్య ప్రపంచమంతటికీ తెలిసినదే. ఆగస్టు 15 సమీపిస్తున్నదనగానే, అక్కడి అదనపు సైనికబలాలను దింపి, అంతర్జాతీయ ప్రాపకంకోసం పోర్చుగీస్‌వారు ఆర్తనాదాలు చేశారు; ఉత్తర అట్లాంటిక్ రక్షణ సమితిసైనికసహాయానంపదలను కూడా అభ్యర్థించారు.

పోర్చుగల్ ఇంతి తతంగం జరిపినప్పటికీ, స్థావరాల పరిస్థితులను తటస్థులచేత నిష్పాక్షికంగా పరిశీలింప చేయాలని విన్పిస్తే ప్రతిపాదనను శీఘ్రమే అమలుపరిచే పద్ధతులపై పోర్చుగీస్ ప్రతినిధులతో ఢిల్లీలో చర్చించడానికి భారత ప్రభుత్వం సమ్మతించింది. ఈ చర్చలలో తమతరఫున పాల్గొనే ప్రతినిధులను నియమించింది.

కాలగమనాన్ని గ్రహించక అవసవ్య మార్గాలనే అనుసరిస్తూ మొండిపట్టుదలతో వితండవాదనలకు దిగుతున్న పోర్చుగీస్ ప్రభుత్వంతో వ్యవహరించడంలో భారతప్రభుత్వం విశేష నిగ్రహాన్ని ప్రదర్శిస్తున్నదంటే, పోర్చుగీస్ స్థావరాల సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి ఏదైనా మార్గం వున్నదేమో అన్వేషిద్దామన్న గాఢాభిలాషే కారణమని చెప్పనక్కర లేదు.

గోవా నిమిత్తం ఉద్యమంలో గోవన్ జాతీయులు మాత్రమే పాల్గొనాలనీ, ఇతర భారతీయులు ఇందులో ప్రవేశించడం భావ్యంకాదనీ ప్రధాని నెహ్రూ చేసిన ఆజ్ఞ ఏ భారతప్రభుత్వ చిత్తశుద్ధికి ప్రబల నిదర్శనం.

కాని, భారతప్రభుత్వ చిత్తశుద్ధిని, నిగ్రహాన్నీ పోర్చుగీస్ ప్రభుత్వం గ్రహిస్తున్నదని చెప్పడానికి నిదర్శనమేమి కనుపించదు.

ముఖాముఖి చర్చలద్వారా సమస్యా పరిష్కారాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్న భారత ప్రభుత్వ సౌమ్యదృక్పథానికీ, ఈ చర్చలలో 'తటస్థ పరిశీలన' విషయాన్ని తప్ప ఏ ఇతర అంశాలనూ ప్రస్తావించరాదని వాదిస్తున్న పోర్చుగీస్ దృక్పథానికీవున్న విపరీతమైన వ్యత్యాసం స్పష్టపడుతున్నది.

ఈ పరిస్థితులలో రేపు 24వ తేదీన ఢిల్లీలో జరిగే చర్చలు ఎంతవరకు సత్ఫలితాలను ఇవ్వగలవన్నది సందేహాస్పదమైన విషయం. భారతదేశంలోవున్న తమ స్థావరాలు పోర్చుగల్ అంతర్భాగాలు కావనీ, మాతృభూమితో వాటి విలీనం అని వార్యమనీ పోర్చుగీస్ అధికారులు గ్రహించినప్పుడే వారితో రాజీ సాధ్యం. ఢిల్లీలో చర్చలు జరగాలనే ప్రతిపాదనను పోర్చుగల్ కేవలం కాలహరణం కోసమే చేసిందో లేక ఏ ఇతర కారణాలవల్లనైనా చేసిందో బయటపడడానికి ఆట్టే వ్యవధి అనవసరమనే మా అభిప్రాయం.

కాలహరణంచేసి సమస్యను తొక్కిపట్టి వుంచాలనీ, విలీనోద్యమాన్ని అణచివేయాలనీ పోర్చుగల్ దురుద్దేశపడుతున్నట్లయితే, అది ఏమాత్రం సరవేరేవనికాదని మాత్రం హెచ్చరికచేయవలసివుంటుంది.

ఇండియా, చైనా, బ్రిటనుల మధ్య స్నేహ బంధాలు

రాఘవన్ అభిభాషణ

పెకింగ్, ఆగస్టు 19: ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రతినిధివర్గం గౌరవార్థంఇక్కడి భారతరాయబారకార్యాలయంలో ఈ నెల 17వ తేదిన చేయబడిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ భారతరాయబారి శ్రీ యస్. రాఘవన్ ఇండియా-చైనాలమధ్య గాఢతర స్నేహబంధాలు ఏర్పాటు కావాలని కాంక్షించారు.

ఇండియా చైనాలమధ్య స్నేహం చరిత్ర ఆరంభమైనప్పటినుంచీఉన్నది. బ్రిటన్ కూడా ఇండియాకు ఆప్తమిత్రము. అందుకనే ఇండియా చైనాలు భారతదేశంతో సహకరించి ప్రపంచ శాంతి, జాతుల సామరస్యం సాధించే కృషిని కొనసాగించాలి, అనిఇండియా కోరుతున్నది, అని శ్రీ రాఘవన్ అన్నారు.

విందుకు హాజరయిన బర్మాప్రతినిధికి కృతజ్ఞత జెబుతూ, ఆయనబర్మా కూడా ఈ స్నేహిత మండలిలోకి వస్తుంది అన్నారు.

అట్లీప్రభుత్వం భారతదేశ చరిత్రలో నిర్మించిన నవయుగాన్ని గూర్చి ప్రస్తావిస్తూ అట్లీ ప్రభుత్వం భారతదేశంలో తమ పాలనను మానిపించి స్నేహాన్ని స్థాపించిందని పేర్కొన్నారు.

ఇందో బ్రిటిష్ స్నేహితాన్ని గూర్చిన ప్రశంసతో సంతృప్తుడయిన అట్లీ ఇండియాకు తమ శ్రేయోకాంక్షలను ప్రకటించారు. ప్రతినిధివర్గంలో మరొక సభ్యుడైన బీవన్ బ్రిటన్, ఇండియా, చైనా, బర్మాల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ పానీయం సేవించారు.

చైనీస్ విద్యామంత్రి, అంతర్జాతీయ వ్యవహారాల ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడూ అయిన చాంగ్ సీ-తో చైనా, ఇండియా, బ్రిటనుల స్నేహితాన్ని ఆకాంక్షిస్తూ ప్రకటించారు.

అణుశక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

వాషింగ్టన్, ఆగస్టు 19: అమెరికా వైస్యం అణుశక్తితో పేడిమిసి,విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నిర్మిస్తుందని ఇవ్వాళ ప్రకటించారు. ఈ నిర్మాణం పర్టిసియాలోని లెవ్వోయారు కోలలో జరుగుతుందనీ, 'నండు మూడేండ్లలో కర్మాగారం పని ప్రారంభిస్తుందనీ తెలుస్తున్నది.

శ్రీ కృష్ణజయంతి

శ్రీ చారాల నరసింహమూర్తి

ఈనాడు ఒక పర్వదినము. శ్రీకృష్ణ జగద్గురువు జన్మించినపరమదినము. ఆ నీతుహీనుడగ సర్వం తెను ఈ నాడు శ్రీ కృష్ణజయంతీ మహోత్సవమును అధిక భక్తి ఉత్సాహములతో జరుపుకొనెదము. పావన చరిత్రుడైన శ్రీ కృష్ణచంద్రుని దివ్యచరిత్ర ఈశుభ్రిగను హృదయమున స్మరించిన ధన్యులమగుట తథ్యము. కురుక్షేత్ర సంగ్రామ రంగమున గీతా ప్రబోధముగావించి మానవకోటి నుద్ధరించిన శ్రీ కృష్ణభగవానుడు గీకులహెరకుల్పవలె ధీరోదాత్తుడు, యోదులు క్షేమవలె నిరాడంబరుడు, భారతీయుల గౌతమ బుద్ధునివలె దయాసముద్రుడు. ఉపనిషత్ ప్రబోధకులగు ఆర్యమహర్షులవలె విరాగి అని సోదరి నివేదిత పతిత జగదోద్ధారకుడైన శ్రీ కృష్ణభగవానుని అభివర్ణించి ఆరాధించినది. డా॥ బిసెంటు చెప్పినటుల శ్రీ కృష్ణుడు ఆబాలగోపాలమునకు ఆరాధ్యదైవము. శ్రీ కృష్ణుని ప్రేమ మతిమ చేతనములు, అచేతనములను గూడ ఆకర్షించినది.

శ్రీ కృష్ణుని చరిత్ర తెలుసుకొనదలచినవారికి ధీరేంద్రనాథపాల్, నుడివినటుల అన్ని ప్రాంతీయ భాషలలోను సుమారు పదవేల గ్రంథములు కలవు. ముఖ్యముగా మహాభారత, భాగవత, హరివంశములు శ్రీ కృష్ణుని చరిత్రను చక్కగ స్పష్టించినవి. ఒక మహారాజకీయ వేత్తగ, మానవజాతీయ త్రిమునిగ భారతము శ్రీకృష్ణుని చిత్రించినది. శ్రీ కృష్ణుడు చారిత్రక పురుషోత్తముడని నిర్ధారణగ చెప్పవచ్చును. డా॥ రాయిచౌదరి అభిప్రాయ పడినటుల బహుగ్రంథ పరిచయ మువలన వివిధరకములగు కృష్ణపాత్రలు మనకు గోచరించును. కురుక్షేత్ర మహాసంగ్రామకాలమునకు సమకాలికుడైన శ్రీ కృష్ణుని పావన జీవితమే భారత, భాగవతములందు మూర్తీభవించెనియు, ఆ చారిత్రక కృష్ణుడే ప్రాచీన భారత రాజకీయ, అధ్యాత్మిక రంగములందు నూతన చైతన్యమును చేకూర్చెనియు సుప్రసిద్ధ చారిత్రక వేత్తలు పర్గిటేరు వాదము.

శ్రీ కృష్ణుని కాలనిర్ణయ మొనర్చుటకు మహాభారత యుద్ధకాల నిర్ణయము కొరవినవలెను. క్రీస్తుకు పూర్వము 1400 సం॥ భారతి యుద్ధము జరిగినటుల పాశ్చాత్య చరిత్ర గ్రంథములు చెప్పచున్నవి. పురాణ గ్రంథములను పరిశీలించి గూడ విచారించిన క్రీస్తుకు పూర్వము 15వ శతాబ్దమునకు దుష్టే భగవానుని దివ్యసందేశములు త్రేతాసంగ్రామము జరిగినటుల తెలియనగును. విష్ణు పురాణము ననుసరించి పరీక్షిత్తు జనకకాలమునకు సందుడు రాజ్యాధిపతియగు కాలమునకు గల మధ్య కాలము 1015 సం॥ ఈ రెండు సంఘటనల మధ్య కాలము 1050 సం॥ లని మత్స్య పురాణము వలన తెలియనగును. భాగవతము ననుసరించి 1115 సం॥లు. పురాణములందు గల సందుడే మహాపద్మనందుడు కావచ్చును. మహాపద్మనందుడు మొదలగు నవనందులు నూరు సంవత్సరములు రాజ్యమేలిరి. వీరి యనంతరమే సామ్రాట్టు చంద్రగుప్తుడు రాజ్యాభిషిక్తుడయ్యెను. చంద్రగుప్తుడు అలెగ్జాండరునకు సమకాలికుడు. చంద్రగుప్తుని కాలమగు క్రీ॥ పూ॥ 320 సం॥ నుండి గత కాలమును గుణించిన కురుక్షేత్ర సంగ్రామము జరిగిన క్రీ॥ పూ॥ 1400 సం॥ చేరెదము. కురుక్షేత్ర సంగ్రామమునకే శ్రీకృష్ణపరమాత్మ పార్థునకు గీతాబోధ గావించి రణోన్ముఖునిగ నొనర్చెను.

శ్రీ కృష్ణ భగవానుడు చారిత్రక పురుషోత్తముడనుట నిర్వివాదాంశము. హోప్కిన్స్ ఉద్దేశానుసారము జీశోద్ధారకుడు, జగద్ధారకుడు అయిన శ్రీ కృష్ణదరిత్రను చెక్కు మానవాతీత సంఘటనలు అవరించినవి. అవి విశేదమగుటకు శ్రీ కృష్ణలీలలను శ్రద్ధాభక్తులతో అర్థముచేసుకొనవలయును. అట్టి సంఘటనలలో రాసక్రీడా ఘట్టము ముఖ్యము. గోపికలు శ్రీ కృష్ణుని భర్తగ భావించి తరించుట లోకమునకు కొంత నిష్ఠురముగ తోచుట సహజము. క్రైస్తవ సిద్ధాంతమునగూడ భగవంతుని భర్తగ ప్రేమించి తరించు సంప్రదాయము కలదు. ఒక కథ యందు ఏసుక్రీస్తు భగవంతుని వరుడుగను, భక్తులను వధువులుగను వర్ణించెను. మధ్య కాలక్రైస్తవ భక్తులు తొమ్మిదిమంది క్రీస్తు యొక్క భార్యలుగ భావించుకుని మోక్షకాములైనటుల అనేక నిదర్శనములు కలవు. కనుక శ్రీ కృష్ణభగవానుని కాలమున ఉద్భవించిన ప్రేమభక్తి విజేతీయులకు గూడ తరణోపాయమైనది.

శ్రీ కృష్ణుని కాలమువరకు హింసాత్మకమగు యజ్ఞకర్మకాండతో కూడిన ఆధ్యాత్మిక రంగమున కృష్ణ గీత వలన విప్లవమగెనది. యజ్ఞ పదమునకు అహింసాత్మకమై త్యాగముతో కూడుకొనిన సత్కర్మయను విశాల భావము ఆవిర్భవించినది. పవిత్ర ప్రేమ, పవిత్రకర్మ, పవిత్ర జీవనములు శ్రీ కృష్ణ భగవానుని దివ్యసందేశములు.

'మధ్యప్రదేశ్'లోని తెలుగు ప్రాంతాలను విశాలాంధ్రలో కలపాలి

పజులాలీ కమీషన్‌కు చాందా జిల్లా ఆంధ్ర సంఘంవారి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, ఆగస్టు 19: మధ్యప్రదేశ్‌లోని చాందా జిల్లాలోని సిరోంచా తహశీల్‌ను మిగతా తెలుగు ప్రాంతాలతో కలిపి విశాలాంధ్రను నిర్మించవలసిందిగా ప్రభుత్వానికి శిఫార్సు చేయాలని చాందాజిల్లా ఆంధ్రసంఘంవారు ఫజలీ కమిషనుకు నిన్నటిదినం చాందాలో ఒక విజ్ఞాపన సమర్పించారు.

ప్రస్తుతపు ఆంధ్రరాష్ట్రం, తెలంగాణా; బరిస్సా, మద్రాసు, మైసూరు మధ్యప్రదేశ్‌లలోని తెలుగు ప్రాంతాలన్నిటిని కలిపి, హైదరాబాదు-సికింద్రాబాదు పట్టణాలు రాజధానిగా ఒక గవర్నరురాష్ట్రం—పార్టు "ఏ"—గా ఏర్పాటు చేయాలని చాందాజిల్లా ఆంధ్రులు కోరుతున్నారని, రెండు తెలుగురాష్ట్రాల నిజానానికి వీరు వ్యతిరేకులనిగూడ ఈ విజ్ఞాపనలో పేర్కొన్నారు.

చాందాజిల్లాలో మరాఠీ తర్వాతి తెలుగు ఎక్కువగా మాట్లాడే భాషయని, ముఖ్యంగా సిరోంచా తహశీల్‌లో తెలుగుభాషవారు ఎక్కువగా వున్నారని వీరు పేర్కొన్నారు. "సిరోంచా తహశీల్‌లో 512 గ్రామాలున్నవి. 1951 జనాభా లెక్కల ప్రకారం ఈ తహశీల్ మొత్తం జనాభా 98,726 మందిలో 48,003 మంది తెలుగు మాతృభాషగాగలవారు 7556 మంది మాత్రమే మహారాష్ట్రులు; మిగతావారిలో 18,212 మంది 'గోండీ' జాతివారు. 21,095 మంది 'మరియా' జాతివారు గోండులు సర్వసాధారణంగా తెలుగు తెలిసినవారు కాగా మరియా జాతివారు తమ అడవి నివాసాలుదాటి యెప్పుడు బయటకురారు. అందువలన తమ మరియాభాష మినహా వారికి మరే భాష తెలియదు. అంటే గోండులకు, మరియాలకు మహారాష్ట్రులతో ఎట్టి సంబంధం లేదు. పైగా వీరు తూర్పుగోదావరి విజిన్న ప్రాంతపు కోయలకు, దొరలకు దగ్గిరవారు. వారికి, వీరికి ఆచార వ్యవహారాలలోను, సంస్కృతి పద్ధతులలోను ఎంతో దూరత్వం వున్నది. కనుక మీ మీటింగ్ లో ఆంధ్రులలో చేర్చవలసి" అని మా విజ్ఞాపనలో పేర్కొన్నారు.

1909 లో చాందా జిల్లా గజెటీర్‌లో సిరోంచా తహశీల్‌లో అధికులు తెలుగువారని, వీరు మద్రాసు రాష్ట్రంలోని వారిని పోలివుంటారని, కాని మహారాష్ట్రులతో ఎక్కడా పోలిక లేదని పేర్కొనబడింది.

"ఈనాటికీ గూడా ఈతహశీల్‌లో విద్యాబోధన తెలుగు ద్వారానే జరుగుతున్నది. కోర్టులలో సాక్ష్యాలు వగైరా తెలుగులోనే వుంటున్నవి. ఈ ప్రాంతపు వాణిజ్యం విజయవాడ, రాజమండ్రి, వరంగల్లులతో ప్రధానంగా జరుగుతున్నది" అనిగూడ వీరివిజ్ఞప్తిలో పేర్కొనబడింది.

చాందా జిల్లా ఆంధ్రుల తరపున మరికొంత సాక్ష్యాన్ని ఫజలీ కమిషనుకు నివేదించుటకు విజయవాడలో వీలు కలుగచేయుటకు కమిషన్ వారు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

చాందాజిల్లాలో కాళేశ్వర రావుగారి పర్యటన

విజయవాడ, ఆగస్టు 19: చాందా జిల్లాలో నాబ్బరోజుల పర్యటన ఆనందకరం విశాలాంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నిన్న విజయవాడ తిరిగివచ్చారు.

ఫజల్ అలీకమిషనుకు సమర్పింపవలసిన నివేదిక విషయంలో ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న సమావేశంలో పాల్గొని, శ్రీ కాళేశ్వరరావుగారు 23 నుండి 30 తేదివరకు కోలారు, చితల్‌దుర్గ ప్రాంతాలలో పర్యటిస్తారు. (స్వ. వి.)

కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

వాషింగ్‌టన్, ఆగస్టు 19: అమెరికాలో కమ్యూనిస్టు పార్టీని నిషేధింపగోరే బిల్లును అమెరికా కాంగ్రెసు ఉభయ సభలూ నేడుఆమోదించాయి. అయితే, దీని ప్రకారం కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం నేరంగా పరిగణింపబడదు. ఇదు సభలకు తిరిగి ఈ అంశంలో సామరస్యం కుదుర్చు నిమిత్తం ఒక్క కమిటీకు పంపబడినది. ఆ కమిటీ తిరిగి కాంగ్రెసుకు అప్పగించు సమయం సమీపించినది.

తిరుక్కొచ్చిలో పోలీసు కాల్పులు

ఆచార్య కృపలానీ అభిప్రాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: తిరుక్కొచ్చిలో ఇటీవల జరిగిన పోలీసు కాల్పుల విషయమై దర్యాప్తు జరిపించి తప్పు ప్రభుత్వానిదో, లేక కాల్పులకు గురిఅయినవారిదో కృపలానీ తేల్చవలన్నారు. ప్రజాసోషలిస్టుపార్టీ ప్రభుత్వానికిఅప్రతిష్ఠ తెచ్చిపెట్టేఉద్దేశ్యంతో, కమ్యూనిస్టులూ, ఇతర ప్రతిపక్షాలవారూ యీతిరుక్కొచ్చిలో దౌర్జన్యాలు ప్రేరేపించినట్లుగా తనకు చిత్రసనీయవర్గాలద్వారా తెలిసిందన్నారు.

ఇటీవలి కాల్పుల దృష్ట్యా తిరుక్కొచ్చి ప్ర. సో. పా. ప్రభుత్వం రాజీనామా చెయ్యాలని పార్టీ కార్యదర్శి డా॥ రామమనోహర్ లోహియా అభిప్రాయంతో కృపలానీ ఏకీభవించడంలేదు. మంత్రివర్గంలో ఒక్కొక్కరికి ఒక్కొక్క శాఖ అప్పగించబడుతుందనీ, అందువల్ల, ఏశాఖలో తప్పు జరిగితే ఆశాఖమంత్రి రాజీనామా చేసేచాలుననీ, మంత్రివర్గంఅంతా రాజీనామా ఇవ్వనక్కరలేదనీ కృపలానీ నేడు పాయంత్రం ఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ తమ వ్యక్తిగత అభిప్రాయంగా వ్యక్తపరిచారు.

"డా॥ లోహియా తిరుక్కొచ్చి మంత్రివర్గం రాజీనామా చెయ్యాలని కోరుతూ ఆప్రభుత్వానికి పంపిన లేఖ ప్రతి తనకు ఇంకా అందలేదని కృపలానీ తెలియపరిచారు.

నిన్న ఫరూకాబాద్‌లో జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ డా॥ లోహియా పంపిన తంతికి వచ్చే సమాధానం అసంతృప్తి కరంగా ఉన్నట్లయితే, తిరుక్కొచ్చి మంత్రివర్గం చేత ప్రజాసోషలిస్టుపార్టీయే రాజీనామా చేయించగలదని చెప్పారు.

ప్రజాస్వామిక వ్యవస్థలో 'సత్యాగ్రహానికి స్థానం ఉండదు. అవసరమేననీ, సాధకబాధకాలు తెలుపుకోడానికి అంతికుమించిన మార్గాంతరం లేదనీ కృపలానీ. ఈ సభలో అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో తమ పార్టీ నడుపుతున్న సత్యాగ్రహోద్యమాన్ని సమర్థిస్తూ, నీటితీరువ రేట్లు హెచ్చింపు సొమ్ము చెల్లించలేని రైతులను ఆరాష్ట్ర ప్రభుత్వం అరెస్టుచేయడం రైతుల ఆస్తులను జప్తుచేయడం ఆఖరికి ఈ జప్తులలో ఆడవారి నగలు వీరలుకూడా వదిలిపెడుచుకోబడినవనీ కృపలానీ చెప్పారు.

కాంగ్రెసువాదులు ఇతరులను విమర్శించడానికి ముందుగా తమఇల్లు చక్కపెట్టుకోడం నుంచిదని, ప్రజలను త్యాగాలు చెయ్యాలని కోరడానికిముందు కాంగ్రెసే త్యాగాలు చెయ్యాలనీ ఆయన అన్నారు.

మన దేశానికి స్వతంత్రం రావడానికి కారణం కాంగ్రెసు కాదనీ, దేశంలో ప్రజలందరూ సమష్టిగా ప్రయత్నించి సందువల్ల స్వాతంత్ర్యం సాధించగలిగామనీ, అంతేకాని, కాంగ్రెసే స్వాతంత్ర్యం సాధించిందని చెప్పకోవడం ప్రజలను తప్పదారిన పెట్టడం. మోసపుచ్చడమేనని కృపలానీ అన్నారు.

గ్రామాలలో నీటి సరఫరా ప్రణాళికలు

ఆర్థిక సహాయంకై ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: పంజాబు, బొంబాయి, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్ర, హైదరాబాద్ స్థానిక స్వపరిపాలనాశాఖ మంత్రులు, మద్రాస్ ఆరోగ్యశాఖ మంత్రి నిన్న న్యూఢిల్లీలో ప్లానింగ్ కమిషన్‌ను కలుసుకొని అభివృద్ధి కార్యక్రమానికి విశాలాల కేటాయింపునుగురించి చర్చించారు. గ్రామీణ నీటి సరఫరా, డ్రయినేజి, సల్లేజి, మురికివేటల పారిశుధ్యము, గ్రామాలలో రోడ్లు మొదలగు పంచవర్షప్రణాళికలో చేరినవానిని గురించి వీరు చర్చించారు. ఈ చర్చలలో ప్లానింగు కమిషన్ డిప్యూటీ చైయిర్మన్ శ్రీ వి. టి. కృష్ణమాచారి, కమిషన్ సభ్యుడు శ్రీ కె. సి. రెడ్డి, రాజకుమారి అమృతకౌరుకూడా పాల్గొన్నారు.

ప్రస్తుత పంచవర్ష ప్రణాళికా కాలంలో మిగిలిఉన్న ఒకటన్నర సంవత్సరాలలోను రాష్ట్రప్రభుత్వాలు నీటి సరఫరా ప్రణాళికలకోసం కేటాయించబడేఅవసరాలకోట్లరూపాయలకంటే చాల ఎక్కువే ఖర్చుపెట్టగల స్థితిలో ఉన్నారని వీరు అభిప్రాయపడ్డారు. నీటి సరఫరా, డ్రయినేజి, సల్లేజి కార్యక్రమాలన్నీ ఒకదానితో ఒకటి సంబంధించినవి కనుక వానిని అలాగే పరిగణించాలనీ, వీటికోసం దేశం మొత్తంమీద 50 కోట్ల రూపాయల మొత్తం కేటాయించాలనీకూడా అభిప్రాయపడ్డారు.

రాష్ట్రాలలో మురికివేటల పారిశుధ్యంకోసం కేంద్రప్రభుత్వం పారిశ్రామిక గృహనిర్మాణం కిచ్చిన పద్ధతి మాదిరే సబ్సిడీలు ఇవ్వాలని వీరు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వాల ఈ స్కీములు నిర్వహణానికి కావలసిన ఆర్థిక సహాయం ప్లానింగుకమిషనువారిని కోరినట్లు తెలియవచ్చినది. ఈ స్కీములకు ఆర్థిక సహాయం చేయడంలో ప్రధానమైన స్థానంకమిషన్ డిప్యూటీ చైయిర్మన్ అన్నారు.

హైద్రాబాద్‌లో ఈనాంలరద్దు

రైతులకు ఋణవిమోచన

ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుపై సంస్థానశాసనసభలో చర్చ

హైదరాబాదు, ఆగస్టు 18: హైదరాబాదు వర్షఋతువు సమావేశం నేడు 2-30 గంటలకు ప్రారంభమైనది. ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు సభకు హాజరుకాలేదు. క్షేత్రకుల గ్యాలరీ క్రిక్కిరిసిపోయింది. సభామందిరం నుండు ఎలాటి ప్రదర్శనలూ జరుగకుండా విస్తారంగా పోలీసులు బందోబస్తు చేశారు. శ్రీ కాళీపట్నం రావు వైద్యా (స్పీకరు) అధ్యక్షతవహించారు.

మొదటిరోజు సభా కార్యక్రమం బిల్లుల ప్రవేశంతోనే ముగిసింది. ముఖ్యమంత్రి శ్రీ దిగంబరరావుబిందూ నాల్గుబిల్లులు ప్రవేశపెట్టారు. 1. హైదరాబాదు ప్రిజన్సు బిల్లు, 2. హైదరాబాదు ప్రిజనర్సు బిల్లు, 3. హైదరాబాదు సివిల్ కోర్టుస్ బిల్లు, 1954, 4. హైదరాబాదు పబ్లిక్ పోలీసు సవరణ బిల్లు. ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు-1. కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ (హైదరాబాదు సవరణ) బిల్లు, 2. హైదరాబాదు జనరల్ సేల్సుటాక్సు (సవరణ) బిల్లు.

ఇండియన్ క్రిమినల్ ప్రాసిక్యూజరు కోడ్ పార్టు "బి" తరగతి రాష్ట్రాలకు కూడా వర్తింపజేసిన పర్యవసానంగా 1894 సెంట్రల్ ప్రిజన్సు చట్టమును స్థానికావసరాలకు అనుగుణంగా సవరించి ప్రజన్సుబిల్లు తీయరూపచేయబడినది. దేశమంతటా ఒకే విధానం అమలు పర్చుటకు యీ అవసరం కల్గిందని బిల్లు ప్రయోజనాలలో తెలుపబడింది. ఖయిదీలకు సంబంధించిన వ్యవహారాలను కూడా మిగతా ప్రాంతాలతో సమన్వయపర్చుటకు రెండోబిల్లు తేబడింది.

1824 వ ఫసలీ హైదరాబాదు సివిల్ కోర్టులచట్టం స్థానే అమలు జరుపుటకు మరో క్రొత్తబిల్లు శాసనసభలో ప్రవేశపెట్టబడింది. ఈబిల్లుప్రకారం ఎక్కువ పనివున్న జిల్లా లేక సబార్డినేటు కోర్టులలో అడిషనల్ జడ్జీలను నియమించడమవును. పని తక్కువగావున్న కోర్టులజడ్జీలు ఇతర జిల్లా లేక తాలూకాల వ్యవహారాలు చూడాలి. సిటీ సివిల్ కోర్టు అడిషనల్ జడ్జి, జిల్లా అడిషనల్ జడ్జీలకు యెక్కువ అధికారాలివ్వబడును.

గృహ యజమానుల లేక కార్పొరేషను అనుమతి లేకుండా యెన్నికలు లేక సినీమా, తిదితిర ప్రకటనలు వ్రాయుట శిక్షార్హమైన నేరంగా ప్రకటించుటకు హైదరాబాదు సిటీ పోలీసు చట్టం సవరిస్తూ బిల్లు ప్రవేశపెటబడెను.

శ్రీ వినాయకరావు విద్యాలంకార్ ప్రవేశపెట్టిన కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ చట్టం సవరణబిల్లు ఇన్‌స్పెక్టరు తెరచు యీ ఫ్యాక్టరీలను పరిశీలించు అధికారం ప్రభుత్వానికి చేకూరుస్తుంది, ఈఫ్యాక్టరీలలో లోపాలవల్ల విదేశాలకు ఎగుమతిచేసిన ప్రతిని గురించి ఎన్నో ఫిర్యాదులు వచ్చినవి. వాణ్యతను కాపాడుటకు ఇన్‌స్పెక్టర్లను నియమించుట అవసరమని ప్రభుత్వం గ్రహించి యీసవరణ బిల్లు తెచ్చింది.

పంచదార, అగ్గిపెట్టెలపై పన్ను జేబ్‌పాయింటుకర్చి మూడు పైసలనుంచి అరుపైసలకు పెంచుటకు సేల్సుటాక్సు చట్టాన్ని సవరించుటకు మరోబిల్లు ప్రవేశపెట్టబడింది. ఈసవరణ ప్రకారం పందదారపై పన్ను అవసరాన్ని పట్టి అణావరకు పెంచుటకు ఈబిల్లు ప్రభుత్వానికి అధికారం యిస్తుంది. ఇంతవరకూ యీసరుకులపై మూడు స్టాయిలలో మూడు మూడు పైసలు చొప్పున పన్ను విధిస్తున్నారు. రెండణాలులేక తక్కువరేటుగల సిగరెట్టు పెట్టెలపై పన్ను ఎక్కువచేయుటకు కూడ యీసవరణ ఉద్దేశింపబడింది. బడ్జెటులోటును పూర్తిచేసుకొను నిమిత్తమై పెట్టె రెండణాలు, లేక ఎక్కువ ధరకు అమ్మే సిగరెట్లుపై పన్ను విధించింది ప్రభుత్వం.

సందికొండ ప్రాజెక్టు

హైదరాబాదు, ఆగస్టు 18: సందికొండ ప్రాజెక్టుసమన్వయ కేంద్రవాటర్ పవర్ సంఘ పరిశీలనలో వున్నదికాబట్టి ఆప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ప్రకటించుటకు ఇదిసమయంకాదని, సి. డబ్ల్యు. డి. ఉపమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగం నేడుశాసనసభలో ప్రతిపక్షసభ్యుడు శ్రీ సెందేంవాసుదేవు ప్రశ్నకు సమాధానమిచ్చారు.

సందికొండ ప్రాజెక్టుక్రింద ఎన్ని గ్రామాలలో ఎన్ని ఎకరాలు సాగులోకి రానున్నదీ, ఎన్ని ఎకరాల భూమి ప్రాజెక్టుక్రింద మునిగిపోయేదీ ఏ ఏ గ్రామాలలో అభూములుమునిగిపోయేదీ తెలుపవలసినదని శ్రీ వాసుదేవ్ కోరగా ఆ వివరాలు తెలుపుటకు నిరాకరించారు రాజలింగంగారు.

వాసుదేవ్:-ఈ ప్రాజెక్టుక్రిందనుంతి ఖర్చవుతుంది? అందులో హైదరాబాదురాష్ట్రపు భాగమెంత?

మంత్రి:-ఆంధ్రరాష్ట్రం వంతు రూ. 122.02 కోట్లు; హైదరాబాదు వంతు రూ. 32.74 కోట్లు.

శ్రీ వాసుదేవ్:-ఈ ప్రాజెక్టుక్రింద ఎంతభూమి సాగుకు రాగలదు?

మంత్రి:-31.83 లక్షల ఎకరాలు.

శ్రీ వి. కె. రాజు:-సభ్యులు కోరిన వివరాలుమీకు తెలుపమంత్రి నిరాకరించవచ్చునా?

ఉపమంత్రి తమ ఘర్షణాధికారముతో చెప్పి, అభ్యర్థనలు వెల్లడిచేయుట [illegible]

ప్రజాక్షేమము కోరన్నారు. అప్రకటనవల్ల ఆ ప్

వరద ప్రమాదాల నివారణకు చర్యలు

గుల్జారీలాల్ నందా సూచన

పాట్నా, ఆగస్టు 19: తరచు వరదలవల్ల విపరీత నష్టాలకు గురిఅయే రాష్ట్రాలలో తన్నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు అవసరమని కేంద్ర నదీ ప్రాజెక్టులమంత్రి గుల్జారీలాల్ నంద అన్నారు.

నంద ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తూయు. పి., ఉత్తరబీహారులలో వరద ముంపుకు లోనైన ప్రాంతాలను విమానంనుంచి 3 గంటలసేపు పరిశీలించారు. బెంగాల్, ఆసాంలలోకూడా ఇట్లా వరదనష్టానికి గురిఅయిన ప్రాంతాలను చూడబోతున్నారు.

నంద పత్రికలవారితో మాట్లాడుతూ, వరదలు ఈఏడు మరీ విపరీతంగా వచ్చాయన్నారు. తాము స్వయంగా చూసిన దానినిబట్టీ, నివేదికలద్వారా తెలుసుకొన్న దానినిబట్టీ ఇట్లా వరదల బాధకు గురిఅయే రాష్ట్రాలలో ఉన్న అధికారులతోకూడిన వరద అజమాయిషీ సంఘాలను ఏర్పాటుచేయటం అవసరమని నే నిర్ణయానికి తాము వచ్చామన్నారు. ఈ సంఘాలు ఈ దిగువ పనులు చేయాలని తను అభిప్రాయంగా చెప్పారు: (1) ఆ ప్రదేశపు స్వభావ స్వరూపాలు తెలుసుకోవటం. (2) అవసరమైన వివరాలు ఏమి తెలియటంలేదో కనుగొని, వీలైనంత స్వల్ప వ్యవధిలో దానిని గురించి సాంకేతిక సలహా పొందటం. (3) వరదల సందర్భంలో సమగ్ర, సంఘటిత పథకాలు వేయటం. (4) వాటిని అమలు జరపటానికి కార్యక్రమం నిర్ణయించటం.

ఈసంఘాలు వివిధవిషయాలకు వేరే సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్రంలోకూడా ఈ విషయమై ఏదోఒకటి చేయాలి. దానిని గురించి ఇంకా తుది నిర్ణయానికి రాలేదుకాని, ఈ విషయమై వ్యవహరించటానికి కేంద్రజల, విద్యుచ్ఛక్తి కమీషన్‌కు ఎక్కువ అవకాశాలు కలిగించాలి అని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో వరదముంపు

లక్నో, ఆగస్టు 19: ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, దౌరియా, బారాబంకీ జిల్లాలలోని పలు ప్రాంతాలు వివిధ నదులలో వచ్చిన వరదలవల్ల కష్ట కష్టాల పాలైనాయని తెలుస్తున్నది. లక్నో జిల్లాలో రెండు రోజులుగా పొంగి ప్రవహిస్తున్న గోమతి, సాయ్ నదులు మూలంగా 15 గ్రామాలు ప్రమాద పరిస్థితిలో వున్నాయి.

అసాంలో 75 లక్షల రూ. ల ప్రభుత్వ ఆస్తినష్టం

షిల్లాంగ్, ఆగస్టు 19: అసాంలో ఇటీవలి వరదలవల్ల 75 లక్షల రూ. ల ప్రభుత్వ ఆస్తినష్టం అయిందని ముఖ్యమంత్రి విష్ణురాంమేధి ఇవ్వాళ తెలిపారు.

రాష్ట్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు పాల్గొన్న ఒక ప్రత్యేక సమావేశంలో ఆయన వైరులకు కలిగిన నష్టం చాలా ఎక్కువ అని మాత్రం అన్నారు. ముఖ్యంగా బ్రహ్మపుత్ర నది వరదలను ఏ విధంగా అరికట్టాలో ఆలోచించి వ్యవహరించేందుకు శాశ్వతంగా ఒకఉన్నతాధికార సంఘాన్ని నెలకొల్పాలని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలిసింది.

బ్రిటిష్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రకటన

లండన్, ఆగస్టు 19: ఇండియాలోని వరదబాధితులకు 8 వందల పౌండ్లు వెలచేసే పాలపొడిని ఢిల్లీ బొంబాయిలోని రెడ్‌క్రాస్ సంస్థల ద్వారా సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేశామని బ్రిటిష్ రెడ్‌క్రాస్ సంస్థ నేడు ప్రకటించింది. జిన్‌వాలోని రెడ్‌క్రాస్ సంస్థల లీగువారు 21 టన్నుల ఆహార పదార్థాలూ తయారుచేస్తూ, సుందరులూ ఇంకా 7 అమెరికన్ విమానాలలో పంపుతున్నామని నేడు ప్రకటించారు. ఇదే విధంగా పాకిస్థాన్ వరదబాధితులకు రెండు విమానాలలో ఆహారాదిపదార్థాలు పంపారు.

1954-55 బర్మా బడ్జెట్టు 15 కోట్లు మిగులు

రంగూన్, ఆగస్టు 19: బర్మాప్రభుత్వం 1954-55 బడ్జెట్టులో ఆర్థిక మంత్రి ఊనిన్ 15 కోట్ల రూపాయలకు పైగా మిగులు చూపించారు.

ఈబడ్జెట్టులో రెవిన్యూ ఆదాయం 92 కోట్ల 60 లక్షల రూపాయలుగా అందవా వేయబడింది. ఖర్చు 77 కోట్ల 51 లక్షల రూపాయలుగా అంచనా చారు. ఈ బడ్జెట్టును ప్రతిపాదించుముందు ముందు వచ్చే జీతాల ఖర్చు కార్యక్రమాలకు అయ్యే ఖర్చును తట్టుకోడానికి కొత్తపన్నులు విధించవచ్చునని సూచించారు.

పఠానుల పట్ల పాకిస్థాన్ వైఖరి

గఫర్‌ఖాన్ విరసన

కరాచీ, ఆగస్టు 19: పాకిస్థాన్ రాజ్యాంగ పథకంలో ప్రసంగిస్తూ రెడ్ షర్ట్సు వాయకుడు ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ పాకిస్థాన్ ప్రభుత్వం బ్రిటిష్‌వారి అడుగుజాడల్లో పఠానజాతివిభజ తెగలమధ్య విభేదాలు తేవటానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ప్రాథమిక హక్కులు, సైనారటీ సంఘాలరిపోర్టు పరిశీలించాలనే తీర్మానంపై ప్రసంగిస్తూ ఆయన అలాఅన్నారు.

ట్రైబల్ ప్రాంతాల ప్రజలలో కొందరిని వెనుకబడిన వర్గంగా పరిగణించి, వారికేవో రకరకాల చర్యలలాంటివి కలిగించాలనే ప్రయత్నం మూస్తుంటే, పఠానులపట్ల ప్రభుత్వవైఖరి కొన్ని అనుమానాలకు తావిస్తున్నదని ఆయన అన్నారు.

తిక్కిన రాష్ట్రాల ప్రజలవలెనే ట్రైబల్ ప్రాంతాలవారూ ప్రజాస్వామిక ప్రక్రియలవారేనని, అందులో కొందరిని వెనుకబడిన వారిగా పరిగణించటం వారి ఐక్యతకు భంగకారి కాగలదని బ్రిటిష్‌వారి విధానాన్నే పాకిస్థాన్ అనుసరిస్తున్నదని ఆయన హెచ్చరించారు.

పాకిస్థాన్ ప్రజలనందరినీ ఒకే ఒక్క పటిష్ఠజాతిగా తియారు చేయాలేకాని, వివిధవర్గాలుగా చేయటం భావ్యంకాదని గఫర్ ఖాన్ పాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఇండియాకు శుభాకాంక్షలు మాలిక్ ప్రకటన

లండన్, ఆగస్టు 19: భారత స్వాతంత్ర్యోత్సవదిన సందర్భంలో భారత జర్నలిస్టు సంఘంవారు ఆ సంఘం హైర్లాన్ తొరాపాదబసు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విందులో సోవియట్ రాయబారి జాకబ్ మాలిక్ భారతదేశానికి శుభాకాంక్షలు ప్రకటించారు. బ్రిటన్ నేటినుంచి సెల్వి లాయిడ్ విందుకు హాజరు కాలేకపోయినందున ఆయనబదులు మాలిక్ టోస్టు చెపుతూ తమ ఉపన్యాసం 10 నిముషాలలో ముగించారు.

ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక, భారత ప్రజాస్వామికం, వారి అభ్యుదయ స్నేహితులకు టోస్టు చెప్పగలిగిన అవకాశం వచ్చినందుకు నాకు సంతోషంగా ఉన్నదిఅని ఆయన అన్నారు.

ఆసియా అభ్యుదయానికి పంచసంవత్సరాల శాంతి

సింహళ ప్రధాని అభిప్రాయం

కొలంబో, ఆగస్టు 19: అగ్నేయ ఆసియా దేశాలు సర్వవిధాల పైకి రావడానికి పంచ సంవత్సరాల శాంతి అవసరమని, అట్టి పంచ సంవత్సరాల శాంతిని అనుభవించడంచేతనే అమెరికా నేడు ఎటిష్ఠమైన దేశంగా తియారుకాగల్గిందని సింహళ ప్రధాని సర్ జాన్ కొటేలవాలా నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

అగ్నేయాసియా వ్యవహారాలలో ప్రస్తుతం ఫార్మోజా వ్యవహారం తీవ్రరూపం తాలుస్తున్నదని, ఇది ప్రతిమించితే యుద్ధానికి గూడా దారితీయవచ్చిన భయం కల్గుతున్నదని ఈ వ్యవహారం నిజంగా యుద్ధానికి దారితీస్తే చైనా-సింహళం బియ్యం రబ్బరు ఒప్పందం వుండటం మూలంగా సిలోను గూడా దెబ్బ తినవలసివస్తుందని సర్ జాన్ అన్నారు.

అగ్నేయ ఆసియా రక్షణసంధి వ్యవహారాన్ని గురించి నూటలాడుతూ, సెప్టెంబరులో జరుగుతున్న సిటో సమావేశం నిర్ణయాలు ఏమిటో తెలిసిన తర్వాతనైనా కొలంబోరాజ్యాలు సమావేశం కావడం తనకు యోగ్యంగా కన్పిస్తున్నదని సర్ కొటేలవాల అన్నారు. విలేఖరులు యీ సంధి సమావేశాన్ని గురించి ప్రశ్నించగా, ఇది ఇంకో కొలంబో పథకం సమావేశంవంటిది అని సర్ జాన్ సమాధానం ఇచ్చారు.

అమెరికాకు తాను బాసటదాన్ని గూర్చిన విమర్శలకు ప్రత్యుత్తరం ఇస్తూ సేను దేశభక్తుణ్ణి, నాదేశాన్ని అమ్ముడం నాపనికాదు అన్నారు.

యాత్రిక సమాచార కేంద్రాలు

ఐదు స్థాపించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: కొత్తగా నే యాత్రిక సమాచార కేంద్రాలు దేశములో కొలకొల్ప బడుతున్నాయి. యాత్రికులను ప్రోత్సహించేటందుకు గాను ఇవి డార్జిలింగు, నిన్లా, ఊటకమండలం, బెంగుళూరు, బొంగాయి బాదులలో పనిచేస్తాయి.

దేశీయ, విదేశీయ యాత్రికులకు, యాత్రిక సౌకర్యాలనుగురించిన సమాచారం తెలుపుతూఉండటం, పంచార కార్యక్రమాలు వేసుకోవటంలోతోడ్పడటం, యాత్రా విశేషాలను ప్రకటిస్తూ ఉండటం ఆయా ప్రాంతాలలో యాత్రికుల సౌకర్యాలను అభివృద్ధి చేయటం వీటిపని. ఈ అయిదుకేంద్రాలలో మూడు పర్వతకేంద్రాలు. ఇందులవల అంతర్దేశీయ యాత్రలు అధికం కాగలవు.

ఇటువంటి కేంద్రాలు శ్రీనగర్, ఆగ్రా, బెనారస్‌లలో ఏర్పడి ఈవరకే పనిచేస్తున్నాయి. ఇవి అన్నీకాక త్వరలోనే ఇంకా ఒకటి రెండు కేంద్రాలుకూడ తెరవవచ్చును.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీలలో ప్రాంతీయయాత్రా కార్యాలయాలు ఉన్నాయి.

అమెరికానుండి ఇండియాకుయాత్రికులను ప్రోత్సహించే నిమిత్తం ఒక యాత్రిక సమాచార కేంద్రం న్యూయార్కులో ఉన్నది.

తటస్థ పరిశీలనపై ఢిల్లీలో చర్చలు

(1 వ పేజీ తరువాయి)

రక ప్రభుత్వం కేటిలేఖలో పేర్కొంది.

ఢిల్లీ సమాధానం: పోర్చుగల్ ఆరోపణ

లిస్బన్, ఆగస్టు 20: ఇండియా పోర్చుగీసు వలసల సరిహద్దులలో పరిస్థితుల పరిశీలనకు తటస్థ సంఘం నెలకొల్పే విషయమై 17వ తేదీన పోర్చుగల్ ప్రాసిన లేఖను నిన్న (19వ తేదీ) ఇండియా, అవలు విషయాన్ని సూటిగా నెప్పకుండా, అస్పష్టంగా సమాధానం పంపినదని పోర్చుగల్ నేడు ఆరోపించుతూ ఒకప్రకటన చేసింది.

"చర్చలకు ఇండియా తన ప్రతినిధులను నియమించిన సూట వాస్తవమే. అయితే ఆగస్టు 8, 12, 17 తేదీ లేఖల్లో పోర్చుగల్ కోరిన విషయాలపై కాకుండా, "ఇతర విషయాలపై" చర్చలు జరపాలన్న ధోరణిని వెల్లడిచేసూ, ఆ ఉద్దేశ్యంతోనే, ఆ విషయాల గురించే చర్చలు జరపడానికి ఇండియా తన ప్రతినిధులను నియమించింది. అందువల్ల ఇండియా పంపిన ఈ జవాబులో చర్చలపట్ల సమ్మతి కనపడలేదు. సమాధానం అస్పష్టంగా ఉంది" అని పోర్చుగల్ నేటి ప్రకటనలో పేర్కొంది.

"ఆగస్టు 19న ఇండియా తన సమాధానాన్ని అందచేసిన కొద్ది సేపటిలో ఢిల్లీలోని కొన్ని వర్గాలవారు, "తటస్థ పరిశీలకులుగా ఎవరెవరిని నియమించాలనే" విషయంపై చర్చించడానికే ఇండియా తన అంగీకారం తెలిపిందని చేసిన ప్రకటనలు తప్పు అని కూడా పోర్చుగల్ ఈ ప్రకటనలో పేర్కొంది.

బాలానంద సంఘం

మదరాసు, ఆగస్టు 20: ఆంధ్ర బాలానందసంఘం త్యాగరాయనగరు వార్షికోత్సవం ఆదివారం సా॥ 6 గంటలకు హిందీ ప్రచారసభ హాలులో జరుగుతుంది. శ్రీ డి. యస్. శాస్త్రి గారు అధ్యక్షతన వహిస్తారు.

చైనా భూభాగంపై అమెరికన్ బలాల అతిక్రమణ చర్యలు

—నవచైనా వార్తాసంస్థ ప్రకటన

లండన్, ఆగస్టు 19: అమెరికా సౌకా వైమానిక బలగాలు, చాంకైషేక్ బలగాలతో జట్టు కలిసి, చైనా కోస్తాను దాటి వచ్చినవని, ఈ అతిక్రమణ చెకియాంగ్ రాష్ట్రం తూర్పుభాగంలో జరిగిందనీ నవచైనా వార్తాసంస్థ ఈరాత్రి ప్రకటించింది.

ఈ వార్త ఈ విధంగా వుంది: ఇవ్వాళ పొద్దున 5-50కి ఒక అమెరికన్ క్రూయిజరు, డిస్ట్రాయరు, వాలును ఎస్కార్టు డిస్ట్రాయర్లు టాచెన్ దీవిలోని చాంకైషేక్ బందిపోటు బలగాలతో జట్టుకలసి చెకియాంగ్ రాష్ట్రానికి తూర్పున సముద్రతీరం పంబజే చర్యలు జరిపాయి.

ఇదే రోజున అమెరికా సైనిక విమానాలు చాంకైషేక్ ఆక్రమణలో వున్న టాచెన్ దీవుల సమీపంలో 40 తిప్పలకు మించి 100 సార్లకు పైబడటం ఇటూ తిరగటం, గిరికీలు కొట్టటం జరిగింది. వీటిలో 4 విమానాలు వెనిలింగ్‌సు తూర్పున సముద్రతీరం వెంబడీ నూ, కెకియాంగ్ రాష్ట్రంలోని పంగ్‌మెక్‌సు ఉత్తరాన 10కిలో మీటర్ల ప్రాంతంలోనూ గస్తీ చర్యలు జరిపే వరకూ వెళ్లింది వ్యవహారం.

ఈ చర్యలలో అమెరికా పసిఫిక్ నౌకాదళానికి చెందినవారూ, టాచెన్ దీవిలో అమెరికన్ సైనిక సలహాదార్లూ పాల్గొన్నారనీ, ఈ కార్యకలాపాల్ని చైనా ప్రజలను రెచ్చగొట్టటానికి జరిగిన సాయుధ చర్యలుగా ఎంచవచ్చునని ఆ వార్తా సంస్థ అన్నది.

ఉత్తమ చలన చిత్రాలకు పతకాలు

డిజైన్ల నిర్ణయానికి కమిటీ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 18. ఉత్తమ చలన చిత్రాలకు భారత ప్రభుత్వం ఇవ్వదలచుకున్న బహుమతి పతకాలకుగాను డిజైన్లను నిర్ణయించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో కళా విమర్శకుడు కార్ల్ జె. ఖండ్లావాలా, వి. కాంతారాం, జి. జె. గోంధలేకర్ (బొంబాయి జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్) సభ్యులుగా నియమింపబడ్డారు.

బహుమతి పతకాలకు డిజైన్లను పంపవలసిందని ప్రభుత్వం చేసిన ప్రకటన ఫలితంగా వచ్చిన డిజైన్లను ఈ కమిటీ పరిశీలించి మంచివాటిని ఏరుకుంటుంది.

ఇండియాలో తయారైన ఒక మంచి కథా చిత్రానికి, మంచి దాక్యుమెంటరీకి బంగారు పతకాలు, వివిధ భాషల్లో నిలువడిన మంచి కథా చిత్రాలకు రెండు పతకాలు భారత అధ్యక్షుడు బహూకరిస్తారు. పిల్లల కోసం తీసిన మంచి చిత్రానికి భారత ప్రధాని బంగారు పతకం బహూకరిస్తారు.

పర్యవేక్షక సంఘ సిబ్బంది

ఇండోచైనాకు ప్రయాణం

కలకత్తా, ఆగస్టు 20: ఇండోచైనా అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ సిబ్బంది 64 మంది ఇవ్వాళ వుదయం విమానాలలో ఆదేశం బయలుదేరి వెళ్ళారు. వీరిలో భారతదేశానికి చెందినవారు 5రి మంది, పోలెండువారు 11 మంది వున్నారు. వీరు మూడు బృందాలుగా హానోయ్, వీస్‌తీన్, వాంపెన్‌లకు వెడతారు.

పోలిస్ బృంద నాయకుడు విమానం ఎక్కేముందు, పత్రికల వారితో మాట్లాడుతూ, జనాభాలో నెమ్మదా నాయకత్వాన భారతదేశం శాంతికై చేస్తున్న కృషిని తమ దేశీయులు చాలా హర్షిస్తున్నారనీ, ప్రజాస్వామ్య, కమ్యూనిజాలు పక్కపక్కన మనగలవని తమ ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తాందనీ, ఈయుద్ధ వరమణ పర్యవేక్షక సంఘంలో భారత, కెనడా దేశీయులతో సహకరించి పనిచేసే అవకాశం కలిగినందుకు తాము చాలా సంతోషిస్తున్నారనీ అన్నారు.

మలయా శాసనసభలో ఎక్కువ ఎన్నికస్థానాలు

నామినేషన్ పద్ధతి చాలావరకు రద్దు

కౌలాలంపూర్, ఆగస్టు 20: గతరాత్రి మలయన్ ఫెడరల్ కౌన్సిలులో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల బిల్లును ఆమోదించటంతో, మలయాలో ప్రజాస్వామికపాలన మరొక అడుగు ముందుకు వేసింది. ఈ చట్టంవలన లెజిస్లేచర్‌లో ఎన్నుకొనబడిన వారికి అధికసంఖ్యాక స్థానాలు లభిస్తాయి. ఇంతవరకు కౌన్సిల్‌లో సభ్యులందరూ బ్రిటిష్ హైకమీషనరు చేత నామినేట్ చేయబడేవారు.

మలయా కాలనీలో క్రమక్రమ స్వపరిపాలన నెలకొల్పేటందుకు అవలంబించవలసిన విధానాన్ని సూచించవలసిందిగా ప్రభుత్వంచే ఎన్నికలకమిటీ ఒకటి నెలకొల్పబడింది. ఆ కమిటీ సూచనలమేరకు నిర్మిస్తున్న చట్టాలలో ఇది మూడవది. ఇదివరకు ఆమోదించబడిన రెండు చట్టాలు మొదటిది మలయాఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ సవరణచట్టం ప్రస్తుత రాజ్యాంగ విధానానికి ఆధారమయిన బ్రిటిషు ప్రభుత్వం మలయా సుల్తానులమధ్య జరిగిన 1948 వ సంవత్సరపు ఒడంబడికను పరిణామప్రక్రియలో సవరించటం నిమిత్తం ఇది ఆమోదించబడింది. రెండవది ఎలెక్టర్ల రెజిస్ట్రేషన్ బిల్లు. వోటర్ల అర్హతలను నిర్ణయించేది.

యూరప్ రక్షణ వ్యవస్థా సమావేశం

ఫ్రాన్సు ప్రతిపాదనలకు మిగతా దేశాల ప్రాతికూల్యం

బ్రస్సెల్స్, ఆగస్టు 19: యూరప్ రక్షణ వ్యవస్థదేశాల సమావేశం ఇవ్వాళ ఇక్కడ ప్రారంభమైంది.

ఫ్రాన్సు ప్రతిపాదించిన సవరణలు నోటివారికి వచ్చినందున ప్రతిష్టంభనం ఏర్పడేపరిస్థితిలో బెల్జియం విదేశాంగమంత్రి స్పాక్ ఒక రాజీ ప్రతిపాదనచేశారు. ఏమనంటే ఫ్రాన్సు సవరణలను పార్లమెంటు ఆమోదం పొందవలసినదనీ, పొందనక్కర్లేనివీ అని రెండు భాగాలుచేసి, పొందనక్కర్లేనివాటిని ముందు చర్చించాలనీ, మిగతావాటిని అట్లా అట్టేపెట్టాలనీ. ఈసూచనపై రేపు సమాలోచనలు జరుగుతాయనుకొంటున్నారు.

ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, ఇటలీ, బెల్జియం, హాలెండ్, లక్జెంబర్గుదేశాల విదేశాంగమంత్రులు పాల్గొనే ఈ సమావేశం ఇవ్వాళ రెండుపార్శ్వాల జరిగింది. తమ సవరణలలో ఏదైనాపనే పశ్చిమ జర్మనీకి హాని కలిగించుతున్నదని ఎవరైనా ఋజువు చేస్తే దానిని మారుస్తామని ఫ్రాన్సు ప్రధాని మెండీస్ ఫ్రాన్సు అన్నారట. హాలండ్ విదేశాంగమంత్రి ఫ్రాన్సు ప్రతిపాదనలు అంగీకారయోగ్యమైనవి కావన్నారు.

డాక్టర్ రాల్ఫ్ బంచ్ సమితి సహాయ కార్యదర్శిగా నియామకం

న్యూయార్క్, ఆగస్టు 19: అమెరికన్ నీగ్రోపాలకుడు డాక్టర్ రాల్ఫ్ బంచ్, సోవియట్ ఉద్యోగి ఇల్యా ఛెర్నిచేవ్‌లను యునైటెడ్ నేషన్స్ సెక్రటేరియట్‌లో ఉన్నతోద్యోగాలలో నియమించబడ్డారు.

వీరి నిద్దరినీ పోర్ట్ ఫోలియోలేని అండర్ సెక్రటరీలుగా ఏ ప్రత్యేక శాఖకు చెందని విశేష సమస్యల నివారణల పరిశీలనకు నియమిస్తూ సెక్రటరీ జనరల్ నేడు ప్రకటించారు.

కుళాయిలకు ఛార్జీలు

గృహయజమానులకు వ్యతిరేకంగా హైకోర్టుతీర్పు

గుంటూరు, ఆగస్టు 17: ఇళ్లకు నీరు సరఫరా చేసేందుకు కుళాయిలకు ఛార్జీలు వసూలుచేయడం తమకు, మున్సిపాలిటీకి 1912లో జరిగిన వప్పందానికి భిన్నమని విజయవాడలోని కొందరు గృహయజమానులు మున్సిపాలిటీపై చేసిన దావా అప్పీలును త్రోసివేస్తూ న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు గారు తీర్పుచెప్పారు.

జిల్లా మున్సిపాలిటీల చట్టంలోని సెక్షన్లు 806, 807 ప్రకారం అదివరకే వున్న ఇళ్ళకు కుళాయిఛార్జీలు వసూలు చేయ వీలులేదని యజమానుల వాదన.

వాదన త్రోసిపుచ్చుతూ న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారు అట్టి ఒప్పందానికి ఆధారమేమీ లేదనీ, వున్న జిల్లా మున్సిపాలిటీల చట్టం ప్రకారం చెల్లదనీ, మున్సిపాలిటీకి అధికారం కలదనీ అన్నారు.

శ్రీ పి. వి. పతిరావు, ఎ. త్రయంబకం, బి. లక్ష్మీనారాయణగార్లు యజమానుల తరపున, శ్రీ పి. సూర్యనారాయణగారు మున్సిపాలిటీ తరపున వాదించారు.

కడపలో సంచార వైద్యదళం

ఆగస్టు 15 నుంచి ప్రారంభం

కడప, ఆగస్టు 17: భారత రెడ్‌క్రాస్ సంఘ స్థానికశాఖ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఏ. కృష్ణస్వామి గారు ప్రభుత్వ అనుపత్తి అవరణలో సంచార వైద్యసేవా దళంకు స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రారంభోత్సవం చేసారు.

రెడ్‌క్రాస్ సంఘ కార్యదర్శి జి. జగన్నాథరావుగారు స్థానిక వైద్యులు, కమిషనులు సహకారం ఇస్తున్నారని అన్నారు.

కలెక్టర్ ఏ. కృష్ణస్వామి గారు మాట్లాడుతూ స్థానిక వైద్యుల, కమిషనుల సహకారంతో ఈదళం తృప్తికరంగా సేవ చేయగలదనే ఆశను వెల్లడించారు.

హైస్కూలు హెడ్‌మాస్టర్ జె. వి. సుబ్బయ్యగారు రెడ్‌క్రాస్ సంఘ కార్యాలయానికి భవన అవశ్యకతను గురించి ప్రసావిస్తూ కలెక్టరు ఆఫీసుకు అనుకొనిఉన్న భూమిని అందుకు ఇవ్వటానికి కలెక్టర్ సహాయం చెయ్యాలని సూచించారు.

శ్రీమతి కసుంబ్రా సేకీగారు సందేశాన్ని డాక్టర్ రంగన్నాథరాజుగారు ప్రారంభంలో చదివారు.

(స్వ. వి)

అమ్మకంపన్ను చట్టానికి సవరణ

కర్నూలు, ఆగస్టు 20: మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం అమలుజరిపిన అమ్మకంపన్ను చట్టానికి ఆంధ్ర ప్రభుత్వం ముసాయిదా సవరణను ప్రకటించింది. ఈసవరణకు వచ్చే అభ్యంతరాలు, సూచనల దృష్ట్యా 4 వారాల తర్వాత ఈసవరణను ప్రభుత్వం పరిశీలిస్తుంది. 1954 జనవరి మొదటి రేదీ నుంచి ఈ సవరణ అమలులోకి వచ్చినట్లు పరిగణించాలనుకుంటున్నారు.

ముసాయిదా సవరణలో ఇలా ఉన్నది:

అమ్మకం పన్నుచట్టంలోని 35 (1) నిబంధనలో తిరువాత తాక్రింది అంశం చేర్చాలి. "నివాసంలేకుండా వ్యాపారంచేసే వర్తకులకు 6 వ నిబంధన (1) ని వర్తింపచేసేటప్పుడు ఆంధ్ర రాష్ట్ర మంతటినీ ఒకే వ్యాపార స్థలంగా పరిగణించాలి."

"కొత్త విశ్వవిద్యాలయాన్ని జయప్రదం చెయ్యండి"

విద్యాశాఖ మంత్రి విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 20: కొత్త విశ్వవిద్యాలయాన్ని జయప్రదం చేయవలసిందిగా విద్యావేత్తలకూ, ప్రజలకూ విద్యాశాఖమంత్రి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రోఛాన్సలరూ అయిన ఎస్. వి. పి. పట్టాభి రామారావ్ గారు విజ్ఞప్తిచేశారు.

సెప్టెంబరు రెండవ తేదీ ఉదయం పదిగంటల తరువాత కొత్త విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

ప్రముఖ విద్యావేత్తలకూ, వివిధ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లకూ, ఛాన్సలర్లకూ, ఇతర ప్రముఖులకూ ఈ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి రావలసిందిగా శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తు ఛాన్సలరు న్యాయమూర్తి కె. సుబ్బారావుగారు పేరున ఆహ్వానాలు పంపించబడుతున్నవని విద్యాశాఖ మంత్రి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి చెప్పారు.

నిన్న జరిగిన మంత్రుల సమావేశంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం తయారు చేశారు. ప్రారంభోత్సవ సన్నాహాలు జరపవలసిందిగా తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పి. అన్నారావుగారిని కోరారు.

అమెరికన్ నేవీ సమస్యపై ట్యునీసియా స్వపరిపాలనపై సెప్టెంబరు మొదటిలో చర్చలు

ఫ్రాన్సు నిర్ణయం: ఖైదీల విడుదల సూచన

పారిస్, ఆగస్టు 19: ట్యునీషియాకు స్వయంపాలనం ఇవ్వడాన్ని గురించిన సమాలోచనలకు ఒక తేదీని నిర్ణయించి, పరిస్థితులుగనుక శాంతియుతంగా వుంటే రాజకీయఖైదీలనందరిని విడుదలచేయడానికి ఫ్రాన్సు నేడు నిర్ణయించుకుంది.

ట్యునీషియాలో స్వయంపాలనాధికారాన్ని, అమలుజరపడాన్నిగూర్చిన ఆలోచనలు ఈ నిర్ణయం ప్రకారం సెప్టెంబరు మొదటివారంలో ప్రారంభిస్తారు. అదిలో ఇది ట్యూనిస్‌లో ప్రారంభమై, అనంతరం పారిస్‌కు బదిలీ అవుతాయి. ట్యూనిస్‌లో ఆ అనంతరం కొన్ని కమిటీలుమాత్రం పనిచేస్తూ వుంటాయి. ఈలోపల ఫ్రెంచిఅధికారులను కలుసుకొని మాట్లాడ్డానికి ట్యునీషియా ప్రధానమంత్రి తహర్ బెన్ మెహర్, తన సలహాదార్లతో పారిస్‌కు వచ్చారు.

ట్యునీషియాలో తరిగి దౌర్జన్యం

ఇది ఇట్లావుండగా తిరిగి ట్యునీషియాలో అక్కడ, అక్కడా తిరిగి దౌర్జన్య చర్యలు ప్రారంభంఅయినట్లు ఫ్రెంచి వారీలు పేర్కొంటున్నారు. నిన్నటి రోజు ఫ్రాన్సునుంచి దక్షిణాన కి జరుగుతున్న స్టేజబండీ పట్టాలను ఎవరో తొలగించడంచేతి ప్రమాదానికి గురి అయింది. కాని నష్టంకల్గలేదు. నిన్న కొంతమంది దాయుధులయిన ట్యునీషియనులు ఒక ఫ్రెంచి వ్యవసాయ క్షేత్రంమీద దాడిచేసిదోచుకున్నారు.

మొరాకోలో అల్లరులు

మొరాకోలోగూడా విప్లవకారులు తిరిగి దౌర్జన్యచర్యలకు పూనుకుంటున్నారు. ఇవ్వాళ కాసాబ్లాంకాలోనూ ఇద్దరు మొరాకో ఉద్యోగులను చంపి, మరో నల్గురిని గాయపరిచారు. యీ వచ్చినవారిలో కౌన్సిల్ ఆఫ్ డిప్యూటీ సీహోడ్డీదీన్ నజీర్ ఖరీఫాగూడా ఒకడు. యీ ఉదంతాన్ని పురస్కరించి ఫ్రెంచి పోలీసులు, సైనికులు పొమాబంటు పట్టణాన్నంతా కుంతికులకోసం గాలించి, ఇళ్లన్నీ వెదికి, కొంతమందిని అరెస్టు చేశారు. పోతే మెక్‌నెస్ అనేచోట నిన్నను ఎవరో ఒక ఫ్యాక్టరీని తగులబెట్టారు. ఫ్రెంచివారీలు మరొకచోట 16 మంది దోషిత్తులను అరెస్టుచేశారు. ఈఅల్లరులు ప్రారంభిస్తే తర్వాత మొరాకోలో ఫ్రెంచివారు ఇంతవరకు 8 వేలమందిని అరెస్టు చేశారు.

న్యూగినీ సమస్యపై డచ్చివారి వాదన

(1 వ పేజీ తరువాయి)

రాజ్యాంగానే ఎంచుతారనీ అన్నారు.

ఇండోనీషియాలోని భారతీయుల బాధ్యత

జకార్తా, ఆగస్టు 19: ఇండోనీషియాలోని భారతీయులు ఇండోనీషియన్లతో కలిసిమెలిసి వుంటున్నందుకు శ్రీమతి విజయలక్ష్మి తమ సంతోషం వెల్లడించారు. స్థానిక భారతీయులు ఆమె గౌరవార్థం ఇవ్వాళ సభచేసి సత్కరించారు. ఆ సందర్భంలో ఆమె ఇండియా, ఇండోనీషియాలు ఒకేవిధమైన ఆశయాలతో పనిచేస్తున్నవనీ, ఇక్కడి భారతీయులు ఈ రెండుదేశాల అనురాగబంధాన్ని దృఢతరంచేయాలనీ అన్నారు. స్థానిక భారతీయులలో ఫుల్ఫలోమల్ కాసుకగా ఇచ్చిన రూ. 125,000/ల రొక్కం, లక్షరూపాయలు విలువచేసే ప్రభుత్వ బాండులను ఆమె ఇక్కడి భారతరాయబారి బద్రుద్దీన్ తియాబ్జీకిఇచ్చి, ఉభయదేశాల ప్రజల సంబంధబాంధవ్యాలను పెంపొందించేందుకు వినియోగించవలసిందిగా కోరారు.

ఈ సభాధ్యక్షుడు శ్రీమతి విజయలక్ష్మి గౌరవార్థం ప్రధాని డాక్టర్ అలీ శాస్త్రీవిజోజో తమ ఇంట్లో విందు చేశారు. ప్రముఖ భారతీయులు ఇండోనీషియన్ అధికారులు ఆహ్వానించబడినారు.

శ్రీమతి విజయలక్ష్మి ఈ అవకాశాన్ని ఇండోనీషియాలో వివిధ ప్రాంతాలయాత్ర ప్రారంభించారు. అధ్యక్షుడు సోకార్నో వెంటరా ఆమె ముందు జకార్తాకు దక్షిణాన 40 మైళ్ళ లోగల బోగోర్ వెళ్ళారు. అక్కడి ప్రజలు ఆమె

రాష్ట్రవార్తలు

బందరు

బందరు నేషనల్ కాలేజి విద్యార్థి సంఘమునకు 6 వ తేదీన జరిగిన ఎన్నికలలో శ్రీ మక్కపాటి రాధాకృష్ణమూర్తిగారు పోటీలేకుండా అధ్యక్షులుగాను, గాజు రామిరెడ్డిగారు ఉపాధ్యక్షులుగాను, తిరుపతి రమణయ్యగారు కార్యదర్శిగాను, సంకర సత్యనారాయణగారు సహాయ కార్యదర్శిగాను ఎన్నుకొనబడ్డారు.

* * *

జాతీయ సేవా సంఘ కార్యవర్గం వారు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతన సమావేశమై జిల్లా హెడ్‌క్వార్టర్సు ఆస్పత్రిని ఆధునిక పద్ధతులపై పునర్నిర్మించాలనీ, మైనరు చేపుల అభివృద్ధికి కేంద్రం మంజూరు చేసిన 420 లక్షలలో సగం మొత్తాన్ని బందరుకేవు అభివృద్ధికి వినియోగించాలనీ రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

తణుకు

అఖిలభారత హరిజనసంఘ కార్యదర్శి శ్రీ వియోగిహరిగారు ఇటీవల ఇచ్చిన విచ్చేశారు. శ్రీ నిడదవోలు మృత్యుంజయ రావు గారు అతిథులకు విందు చేశారు. శ్రీ వియోగి హరిగారు బాలపర్వతి శ్రీ సమాజం పంచదీపించారు. అస్పృశ్యతా నివారణ గురించి శ్రీ వియోగిహరి ప్రసంగించారు. సమాజ బాలికలు ప్రాచీన, ఆధునిక తెనుగు కవుల గేయాలు గానం చేశారు.

పిడపర్తి, గో. జిల్లా ప్రథమ అస్పృశ్యతా నివారణ మహాసభ తుమ్మలపల్లి వీరభద్రంగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ వియోగిహరి వి. యస్. మూర్తి, చెరుకువాడ వెంకటనరసింహం, నేతి సుబ్బపతిగార్లు మాట్లాడారు.

జమ్మలమడుగు

జమ్మలమడుగు స్కూళ్ల డిప్యూటీ ఇన్స్పెక్టరు గారైన శ్రీ కె. రామశాస్త్రిగారు కర్నూలు ట్రెయినింగు స్కూలుకు ప్రధానోపాధ్యాయులుగా బదిలీఅయిన సందర్భమున వీడ్కోలు సభ జరిగెను. శ్రీ బి. కేశవశెట్టిగారు అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. వి. శేషన్నగారు వారి విద్యా సేవను గురించి కార్యదీక్షను గూర్చి సదస్యులకు విన్నవించారు. శ్రీ ఎం. రంగప్ప శెట్టిగారు మాట్లాడారు. శ్రీ వి. సుబ్రమణ్యం. ఎం. రామయ్య. పి. వెంకట్రామయ్యగార్లు కార్యక్రమము నిర్వహించారు. అధ్యక్షులవారు శ్రీ కె. రామశాస్త్రిగారి పాండిత్యమునుగూర్చి మాట్లాడారు. శ్రీ కె. రామశాస్త్రిగారు ఉచితరీతిన జవాబు చెప్పారు. తేనీటివిందు అనంతరము కృతజ్ఞతాభివందనములతో సభముగిసెను శ్రీవారిని మేళతాళములతో ఉపాధ్యాయ బృందము బహుత్సవముచేసి వీడ్కోలు యిచ్చారు.

ఒంగోలు

తంతితపాలాశాఖ కార్మికసంఘం వారు స్థానిక బ్రాంచి వార్షికసమావేశం యీనెల 22 వ జరపాలని తీర్మానించారు.

సి. వి. యస్. పతనమందిరానికి నూతన అధ్యక్షులుగ శ్రీ డబ్ల్యు. సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగ వి. వి. యస్. శాస్త్రి, కోశాధికారిగ కె. రామకృష్ణయ్య, సభ్యులుగ యం. యస్. ఆర్. వి. కృష్ణారావు, జి. సత్యనారాయణ, కె. వీరాస్వామి నాయుడుగార్లను ఎన్నుకున్నారు.

మున్సిపల్ హైస్కూలు సీనియరు తెలుగుపండితులు భారతుల మార్కండేయశర్మగారి పదవీవిరమణ సందర్భంలో వీడ్కోలు సభజరిగింది. శ్రీయుతులు డి. రాఘవరావు, డి. కామేశ్వరావు, ఆర్. రంగారావు, యల్. లక్ష్మీనృసింహరావు, వాకిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగార్లు ప్రసంగించారు.

శ్రీ మార్కండేయశర్మగారు స్థానిక కళాశాల తెలుగుపండితులుగ నియమింపబడినారు. స్కూలుసిబ్బంది యీ సందర్భంలో వారికి తేనీటి విందు గానించారు.

తాడిపత్రి

తాడిపత్రి తంతితపాలా పనివారల సమావేశము 8-8-54 న పోస్టాఫీసు హాలులో శ్రీ టి. నరసింహారిగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ చల్లా సుబ్బరాయుడుగారు ఉపన్యసించారు. సంఘ కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వర్లుగారు ఉపన్యాసకులను సభ్యులకు పరిచయము చేశారు. కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లుగారు అంతవరకు సంఘము సాధించిన విజయములనుగురించి మాట్లాడారు. తరువాత సంఘ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లుగారు కర్నూలుకు మార్చబడినందులకు తమ హర్షం వెలిబుచ్చుచు పలువురు ప్రసంగించిరి. అల్పాహారవిందు, ఫోటోలతో సభ ముగిసెను.

నూతన సంవత్సరమునకు ఈ క్రింది కార్యనిర్వాహకులుఎన్నుకొనబడ్డారు.

అధ్యక్షులు-శ్రీ టి. నరసింహారి, ఉపాధ్యక్షులు-శ్రీ కె. రంగరావు, కార్యదర్శి-శ్రీ డి. కె. వెంకోబరావు, సహాయ కార్యదర్శి-శ్రీ ఎస్. మల్లయ్య చెట్టి, అర్గనైజింగ్ కార్యదర్శి-శ్రీ వి. రంగయ్య, కోశాధికారి-శ్రీ పై. సుబ్రహ్మణ్యము, ఆడిటరు-జనాబ్ ఎమ్. గౌబూ సాహెబు.

రహదార్లశాఖ మేస్త్రీల జీతాలు

చిత్తూరుజిల్లా సభ సూచనలు

మదనపల్లి, ఆగస్టు 17: రహదార్లశాఖ మేస్త్రీల జీతాల విషయంలో రెండు వర్గాలుగా విభజించి మొదటి తరగతివారికి 60-2-80, రెండవ తరగతి వారికి 30-1-50 చొప్పున ఇవ్వాలనీ, మేస్త్రీలందరికీ సర్వీసు రిజిస్టరు యేర్పాటు చేయాలనీ, సర్వీసునుబట్టి ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ, సైకిల్ అలవెన్సుకూడ యివ్వాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న జ్యోతి సినిమాహాలులో శ్రీ టి. గోపాలకృష్ణయ్యగుప్తగారి అధ్యక్షతన జరిగిన చిత్తూరుజిల్లా హైవేస్ మేస్త్రీల మహాసభలో తీర్మానించారు.

జిల్లా హైవేసు మేస్త్రీల సంఘం ఏర్పరచాలని నిర్ణయిస్తూ మదనపల్లె సబ్ డివిజన్‌కు యం. గోపాలనాయుడు, మునిరత్నంపిళ్లై, కె. నారాయణగార్లతోను, చిత్తూరు సబ్‌డివిజన్‌కు బి. ఏసురత్నం, టి. ఆర్. గోవిందస్వామి, యస్. భాదర్ సాహెబ్‌గార్లతోను, తిరుపతి సబ్‌డివిజన్‌కు జి. కె. సుబ్రహ్మణ్యం, సి. సుబ్రహ్మణ్యం, కె. పాపయ్యపిళ్లెగార్లతో కార్యవర్గం ఎన్నుకొన్నారు.

ఊరవకొండ బోర్డు హైస్కూలు సారస్వత సంఘం

ఊరవకొండ, ఆగస్టు 18: శ్రీ కరిబసవస్వామిబోర్డు హైస్కూలు సారస్వతసంఘానికి ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు యీనెల 9 న ప్రారంభోత్సవం గావించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. నారాయణరెడ్డిగారు స్వాగతంచెప్పారు. శ్రీ పందా నారాయణప్ప అధ్యక్షతన వహించారు. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు జాతీయపతాక ప్రతిష్ఠాపన గావించారు. శ్రీ పేరరాజుగారు మంత్రిగారికి స్వాగతపత్రం సమర్పించారు.

మంత్రిగారు ప్రసంగిస్తూ సారస్వతం విజ్ఞాన సంబంధమైయుండాలనీ, వివేకం, వినయం విద్యార్థులకు ముఖ్యమనీ పుద్బోధించారు. శ్రీ సుబ్బారెడ్డి, పైడి లక్ష్మయ్య, గార్లు ఉపన్యసించారు. అధ్యక్షుని ఉపన్యాసం అనంతరం, శ్రీ యు. వీరన్న వందనాలతో సభ ముగిసింది.

గోవధ నిషేధానికి శాసనం

ప్రభుత్వానికి ఏలూరు ప్రముఖుల విజ్ఞప్తి

ఏలూరు, ఆగస్టు 18: దేశంలో గోవధను పూర్తిగా రద్దు చేయవలసిందని శిఫార్సు చేసినందుకు ఉత్తర ప్రదేశ ప్రభుత్వాన్ని వారిచే నియమింపబడిన గోసంవర్ధనీ కమిటీవారిని అభినందిస్తూ జన్మాష్టమిలోగా ఆ విధంగా శాసనం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఆ విధంగా శాసనం చేసి, దేశంలో రాజకీయాలతో సంబంధంలేని వ్యక్తులు యిందు నిమిత్తం చేయదలచిన సత్యాగ్రహాన్ని వారించవలసిందిగానూ, ఏలూరులోని ఈ క్రిందివారు తంతివార్తలు పంపారు.

1. కొత్తమాసు కృష్ణారావు, పట్టణ కాంగ్రెసు సంఘం, 2. తిమ్మన నారాయణమూర్తి, అధ్యక్షుడు, ఏలూరు బట్టల వర్తక సంఘం, 3. పసుమర్తి పురుషోత్తం, అధ్యక్షుడు, ఏలూరు అన్నవస్త్ర వైద్య విద్యాదాన సమాజం. 4. ఉప్పు ఉళ్ళిక్కి, ఏలూరు కూరగాయ వర్తకుల సంఘాధ్యక్షుడు 5. కొత్తమాసు సీతారామయ్య, ఏలూరు గోరక్షణ సమితి అధ్యక్షులు 6. శ్రీ దామరాజు వెంకట్రావు, ఏలూరు న్యూనిసిపల్ చైర్మన్ 7 శ్రీ కంభంపాటి కన్నయ్య ప. గోదావరి జిల్లాబోర్డు మాజీ అధ్యక్షులు. 8 శ్రీ అత్తిలూరి సర్వేశ్వరరావు పట్టణ కమ్యూనిస్టు కమిటీ, 9. పేరాబత్తుల తాతయ్య, ఏలూరు రైసుమిల్లు అస్సోసియేషన్ కార్యదర్శి, 9. శ్రీ కట్టా సుబ్బారావు ప. గోదావరిజిల్లా అస్సోసియేటెడ్ వాణిజ్య మండలి అధ్యక్షుడు. స్వ. వి.

వరదబాధితులకు సహాయ పడండి

రెడ్‌క్రాస్ సంఘం విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 19: దేశంలో వరదలు తదితర భీభత్సాలవల్ల నష్టపడ్డ వారికి సహాయం చేయవలసిందిగా ఆంధ్రరాష్ట్ర రెడ్‌క్రాస్ సంఘం వారు ఒక విజ్ఞప్తి చేశారు. రొఖ్కం రూపంలోగాని, వస్త్రాలు మొదలయిన వాటి రూపంలోగాని విరాళాలు ఇవ్వవచ్చు. ఉచితంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయవలసిందిగా సినిమా ప్రదర్శన శాలలను కోరుతున్నారు. ఈ విరాళాల సేకరణకుగాను ఒక నాటకం ప్రదర్శిస్తామని సెక్రటరియేట్ ఆంధ్ర సంఘంవారు వాగ్దానం చేశారు. ఇదే విధంగా విరాళాల సేకరణకుగాను విజ్ఞప్తి చేయవలసిందిగా జిల్లా రెడ్‌క్రాస్ సంఘాలను రాష్ట్ర రెడ్‌క్రాస్ సంఘం కోరింది.

కర్నూలులోని రాజభవన్‌లోవున్న ఆంధ్రరాష్ట్ర రెడ్‌క్రాస్ సంఘం కార్యదర్శి చిరునామాకు విరాళాలు పంపిందవచ్చు.

పుచ్చకాయల మడ - పత్తికొండ రోడ్డు

పత్తికొండ, ఆగస్టు 17: మొన్న సాయంత్రం పుచ్చకాయలమడ గ్రామములో పుచ్చకాయలమడ - పత్తికొండ రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవము పత్తికొండ తహశీలుదారు శ్రీ సాకరు సాహెబుగారు జరిపారు. ఈ రెండు గ్రామములమధ్య 2½ మైళ్ల రోడ్డు నిర్మాణమునకు రూ. 16000/-లకు అంచనా అయినదని ఆ గ్రామప్రజలు సమిష్టి కృషిద్వారా కొంతవరకు పని జరిపినతర్వాత గ్రామాల అభివృద్ధికి కేంద్ర సహాయ నిధి నుండి సగం గ్రాంటు వచ్చునని ఆశింపబడుచున్నది.

రోడ్డునిర్మాణ ప్రారంభోత్సవము తరువాత వారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. వారు తమ అధ్యక్షోపన్యాసములో, ప్రతిదానికి ప్రభుత్వము మీద ఆధారపడకూడదని, గ్రామాల అభివృద్ధికొరకు ప్రజలు సమిష్టి కృషిద్వారా పనులు జేసుకొనవలెనని ప్రబోధించారు. జాతీయ, సమాజ వికాస కార్యక్రమముల గూర్చి ప్రసంగించారు. శ్రీయుతులు శంకరశర్మ హెచ్. శ్రీరాములుగార్లు మాట్లాడారు. శ్రీ నరసింహారెడ్డిగారి వందన వాచకములతో సభ ముగిసినది. ఈ సందర్భములో అల్పాహారవిందు జరిగినది.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి

కర్నూలు, ఆగస్టు 19: పూనాలో ప్రస్తుతం పది కరువుశృతో దానంతట అదే పనిచేస్తున్న కొత్తరకం నూలు యంత్రాన్ని చూచిరావడానికి ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రకాశం కోటయ్యగారిని పంపించాలని ఇటీవల జరిగిన సమావేశంలో విజయవాడలోని ఆంధ్రరాష్ట్ర చేనేత సహకారసంఘం నిర్ణయించింది. రాష్ట్ర చేనేతసహకార సంఘానికిచెందిన పట్టాలు చేతి నిపుణులకు ఎమ్. నరసయ్య గారుకూడా ప్రకాశం కోటయ్యగారితో కూటు పూనాకు వెళతారు.

చేనేత కారిగ్రామికులకు నూలు చవకగా దొరకటం కొనడానికి వీలుగా కారిగ్రామికులే తమబద్ద ఉంచుకుని పనిచేసే చిన్న చిన్న నూలుయంత్రాలు తయారుచేసే చిన్న పరిశ్రమలు [illegible] యంత్రాలను ప్రవేశపెట్టాలని [illegible] కారిగ్రామికులు ఆంధ్రదేశ [illegible] యంత్రాలు [illegible] కొనుగోలుకు [illegible] ఆంధ్రలో ప్రవేశ పెట్టవచ్చు.

వచ్చే రెండేళ్లలో అన్ని హైస్కూళ్లలోనూ దేశరక్షణ సహాయదళాలనిర్మాణం

రాష్ట్ర విద్యామంత్రి ప్రకటన: ముందుగా 100 హైస్కూళ్లలో ప్రారంభం

అనంతపురం, ఆగస్టు 18: రాష్ట్రంలోని అన్ని హైస్కూళ్లలో రాబోయే రెండేళ్ళలో దేశరక్షణ సహాయదళాలు (ఆర్మ్‌డ్ యూనిట్) ప్రారంభింపబడతాయనీ, అయిదేళ్ళలోగా ప్రతి విద్యార్థి దేశరక్షణ సహాయదళాలలో శిక్షణ పొందుతాడనీ, వెంటనే నూరు స్కూళ్ళలో ఎ. సి. దళాలు ప్రవేశపెట్టబడతాయనీ, సేవనల్ కాడెట్ దళాలు ఈ ఏడాదిలో గుంటూరు తిరుపతిలోని భస్పుగ్రేడ్ స్త్రీల కళాశాలలలో ప్రవేశపెట్టబడతాయనీ విద్యామంత్రి ఎస్. బి. సి. పట్టాభి రామారావుగారు ఇవాళ ఇక్కడ వెల్లడించారు.

ఆంధ్రరాష్ట్రంలోని ఉపాధ్యాయ దేశరక్షణ సహాయదళాల ప్రథమజట్టు శిక్షణ పూర్తిసందర్భంగా పోలీసు రిజర్వుపారేడ్ గ్రౌండ్సులో ఈఉదయం జరిగిన సమావేశంలో విద్యామంత్రి ప్రసంగిస్తూ క్రమబద్ధమైనశిక్షణఇచ్చిన పక్షంలో, పౌరసత్వాలశిక్షణ, క్రమశిక్షణ, సైనికశిక్షణ గరపటంలో ఉపాధ్యాయులు అందవేసిన చేతులు కొనగరనే తాము విశ్వసిస్తున్నామన్నారు. తమ ఆశను బుజువుపర్చినందుకు అభినందిస్తూ జాతికి సేవ చేయమని ఉద్బోధించారు.

తర్వాత, మంత్రి ఉపాధ్యాయులకు బాడ్జీలు, సర్టిఫికెట్లు ఇచ్చారు.

కమాండర్ ఎన్. సత్యనారాయణగారు స్వాగతం చెబుతూ ఆర్థిక కారణాల మూలంగా సేవనల్ కాడెట్ దళాలను అన్ని విద్యాసంస్థలలో ప్రారంభించ సాధ్యం కాదనీ, అందువల్లనే సైనికాధికారులు తక్కువ ఖర్చులో, ఆశించిన ఫలితాలు రాగల స్కీమును సిఫార్సు చేశారనీ, పక్షులోజుల శిక్షణ చాలదనుకున్నామనీ, ఆచరణలో చాలా విజయవంతం కాగలిగిందనీ, ప్రతి పాఠశాలలో ఎ. సి. దళాలను ప్రారంభించి, కనీసం వందమంది విద్యార్థులకైనా ప్రతిపాఠశాలలో శిక్షణ గరపాలనీ ఉద్బోధించారు.

స్కూళ్ల డివిజనల్ ఇనస్పెక్టర్ ఎల్. బుల్లయ్యగారు కృతజ్ఞతాభివందనాలు సమర్పించారు. (స్వ. వి.)

గ్రంథాలయ విశారద తరగతి

పటమటలంక, ఆగస్టు 16: ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారిలా వ్రాస్తున్నారు.

'గ్రంథాలయవిశారద' తరగతి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కేంద్ర కార్యాలయమున్న శ్రీ సర్వోత్తమభవనములో 1954 అక్టోబరులో ప్రారంభమగును.

18 సంవత్సరములు వయసు గలిగి యస్. యస్. యల్. సి. లేదా దీనికి సమానమైన పరీక్షనిచ్చిన వారిందు చేర్చుకొనబడుదురు. గ్రంథాలయ సేవకులకు, స్త్రీలకు ముందిన కాశిమువ్వబడును. రిజిస్ట్రేషనులు పంపినవారికి దరఖాస్తుఫారము, పాఠ్యప్రణాళిక పంపబడును. సెప్టెంబరు 10 వ చేదీ లోపలదరఖాస్తులు కార్యదర్శి, ఆంధ్రదేశ గ్రంథాలయసంఘము, పటమటపోస్టు, కృష్ణాజిల్లా చిరునామాకు చేరునట్లు పంపవలెను."

రాష్ట్ర గ్రంథాలయ కమిటి

విజయవాడ, ఆగస్టు 16: గ్రంథాలయాల నిర్మాణం, నిర్వహణ, మున్నగు సమస్యల చర్చించుటకు వెంటనే స్టేట్ లైబ్రరీ కమిటీని సమావేశపరచాలని ప్రభుత్వానికి శ్రీ పాతూరి నాగభూషణంగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఒంగోలులో తాలూకా గ్రంథాలయం ప్రారంభం

ఒంగోలు, ఆగస్టు 16: ఒంగోలు తాలూకా కేంద్ర గ్రంథాలయానికి నిన్న సాయంత్రం నాయని నరసింహారావుగారిచే ప్రారంభోత్సవం జరిగింది. శిరణు రామస్వామి చౌదరిగారు మాట్లాడుతూ గ్రంథాలయోద్యమాన్ని ఆంధ్రలో ప్రజలే ప్రారంభించారనీ, శ్రీ॥ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు యీ విషయంలో కృషిచేశారనీ, తర్వాత కాంగ్రెసు ప్రభుత్వం చట్టం చేసిందనీ, ఈజిల్లాలో ఇప్పటికి 8 తాలూకాలలో గ్రంథాలయాలు స్థాపింపబడ్డాయనీ, త్వరలో నర్సారావుపేట, అద్దంకిలలో కూడా స్థాపింపబడగలవనీ, ప్రజల సహకారం కావాలనీ వివరించారు.

ఎస్. వి. జగ్గారావు నాయుడు, పి. రామకృష్ణయ్య, గారలు మాట్లాడారు. నారాయణప్పగారి వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

తిరువూరులో గ్రంథాలయం

విజయవాడ, ఆగస్టు 18: తిరువూరు జాతీయోద్యమ స్థానం [illegible] తిరువూరులో ఒక గ్రంథాలయం స్థాపించబడిన [illegible] కార్యవర్గం మ. గ్రామాభివృద్ధి శ్రీ [illegible] ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి.)

మద్యనిషేధ సమస్య

గవర్నరుకు కృషికిసాన్ పార్టీ నాయకుని విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 19: మద్యనిషేధ పరిశీలక సంఘంవారి నివేదిక గురించి ఆంధ్ర శాసనసభ చేసిన తీర్మానాన్ని మంత్రివర్గం అమలుజరపక పోవడం ప్రజాస్వామ్యానికీ, పార్లమెంటరీ సంప్రదాయాలకూ విరుద్ధమని యీరోజు శాసన ఆంధ్ర గవర్నరుకు తెలియచేసినట్లు శాసనసభా కృషికిసాన్ పార్టీ నాయకుడు గొతు లచ్చన్నగారు నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు. యీవిషయాన్ని ఆయన ఇంకా యిలా వివరించారు.

"మద్యనిషేధం గురించి శాసనసభ చేసిన తీర్మానం అనధికార తీర్మానమనీ, కనుక అది కేవలం సిఫార్సు మాత్రమేననీ మంత్రివర్గం చెపుతున్న వాదన సమంజసమయిందికాదు. ఎందుచేతనంటే ఆరిపోర్టును పరిశీలనకు తీసుకోవాలనే తీర్మానం అధికార తీర్మానమే. అధికారికంగా ముఖ్యమంత్రి తీర్మానము ప్రతిపాదించగా అనధికార కార్యక్రమం పరిశీలనకు తీటాయించబడిన రోజు అధికార కార్యక్రమ పరిశీలనరోజుగామార్చబడింది. ప్రభుత్వం తలపెట్టిన 'నీరా' ప్రణాళిక కొత్తదికాదు. నీరానూ, బెల్లాన్నీ తయారు చేయడానికి రాష్ట్రంలో ఇప్పటికే చాలాసంఘాలు పనిచేస్తున్నవి. అటువంటి ప్రణాళిక గీతపనివారి నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదు. పైగా గీతపనివారిమీద అదనంగా దానివల్ల ఒత్తిడివచ్చి, అనీతి ఎక్కువవుతుంది.

"ఈనామ్ రైతులను భూములనుంచి వెళ్లగొట్టడానికి వీలులేకుండా ఒక ఆర్డినెన్సు అమలుజరపవలసిందిగా కూడా గవర్నరుకు విజ్ఞప్తిచేశాను. యీనామ్ రైతులను భూములనుంచి వెళ్ళగొట్టే విషయం గురించి న్యాయస్థానాలలో జరుగుతున్న విచారణలను ఆపడానికీ, ఇదివరకు రైతులవద్దనుంచి తీసుకొనబడిన భూములను ఆయా రైతులకు తిరిగి ఇవ్వడానికీ ఆర్డినెన్సులో అవకాశం ఉండాలి."

జైళ్ళలో సత్యాగ్రహుల పరిస్థితి

న్యాయశాఖ మంత్రికి విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 19: వెల్లూరు, అలిపురం జైళ్ళలో ఖైదీలుగా వుంటున్న గీతపనివారు, రైతుల ఇబ్బందులను వివరించుతూ కృషికిసాన్ పార్టీనాయకుడు గొతు లచ్చన్నగారు ఆర్థిక, న్యాయశాఖలమంత్రి విశ్వనాథంగారికొక విజ్ఞప్తి సమర్పించారు. రాజమండ్రిజైలులోని సత్యాగ్రహఖైదీలకు రోజుకు ఇరవై బౌన్సుల బియ్యం రేషన్ ఇస్తూండగా ఈ జైళ్ళలోని సత్యాగ్రహఖైదీలకు ఎనిమిది బౌన్సుల బియ్యమూ, ఎనిమిది బౌన్సుల జొన్నలరేషన్ ఇస్తున్నారని లచ్చన్నగారు ఆ విజ్ఞప్తిలో వివరించారు. వెల్లూరు, అలిపురం, బళ్ళారి సెంట్రల్ జైళ్ళలోని ఖైదీలను ఆంధ్రరాష్ట్రంలోని జైళ్ళకు మార్చడానికి వెంటనే చర్యలు తీసుకొనవలసిందిగా అభ్యర్థించారు.

మద్రాసు, మైసూరు ప్రభుత్వాల అనుమతితో నెల్లూరు, అలిపురం, బళ్ళారి సెంట్రలు జైళ్ళలోని ఖైదీలను చూచి లచ్చన్నగారు నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు. లచ్చన్నగారు ఇదే విధంగా ఉపముఖ్యమంత్రిని కూడా అభ్యర్థించారు.

గీత పనివారలకు శిక్షలు

చిత్తూరు, ఆగస్టు 19: మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించి, మొన్న 15 వ తేదీన కల్లు గీసినందుకు 9 మంది మాజీ గీతపనివారలకు చిత్తూరు సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం కఠినశిక్ష విధించారు.

జి. వి. చలపతిరావుగారు ప్రారంభించారు. గ్రామవాస్తవ్యులు యీ గ్రంథాలయానికి 250 గ్రంథాలు బహూకరించారు.

సాయంత్రం తిరువూరు బోర్డు ఉన్నతపాఠశాల ఆవరణలో శ్రీ జి. వి. చలపతిరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటాచారి, స్కూళ్ల సీనియరు ఇన్స్పెక్టరు శ్రీ బివి యస్సుగారు తదితరులు జాతీయ ప్రణాళికనుగూర్చి, స్వతంత్రోద్యమ ప్రాముఖ్యతను గూర్చి ప్రసంగించారు. అనంతరం బుర్రకథ చెప్పబడింది. నాటకాలు ప్రదర్శింపబడినవి.

స్వతంత్రోద్యమ పథకం వారిచే [illegible] తిరువూరులో [illegible] ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి.)

వేముల దీవి ప్రాజెక్టు క్రింద నీరు సరఫరా

ప. గో. జిల్లా రైతుసంఘ కార్యవర్గం అభ్యర్థన

తాడేపల్లిగూడెం, ఆగస్టు 18: వేముల దీవి ప్రాజెక్టు నిర్మాణం పూర్తియైనప్పటికి ఇంకా నీరు సరఫరా కానందున రైతులు అసంతృప్తి చెందివున్నారు. గానవంట సేవత్సేసంవత్సరపు రెండవ పంటకైనా సరఫరా చేయాలనీ, ప్రతి ఫీర్కా కేంద్రంలో ఒక పశువైద్యశాలయేర్పాటుచేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసరాజాగారి అధ్యక్షతన జరిగిన పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

రోటేషన్‌లో వున్న దాళవాకు, ప్రథమపంట ఆకుమళ్లకు తోటభూములకు నష్టంకలిగిస్తున్న అదనపుప్రాంతం (అడిషనల్ ఏరియా) రద్దుచేయాలనీ కొల్లేటి బంజరు, చాటపర్రు, కొణికి ముప్పుగు గ్రామాలభూములు అంచనా వేయించి కృష్ణకాల్వక్రింద దాళవా గ్రాంటుచేయించాలనీ, మెరకతాలూకాల్లో విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలనీ కూడా కోరారు.

చిత్తూరుకు మంత్రి శ్రీ సంజీవయ్య రాక

చిత్తూరు, ఆగస్టు 17: ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సంజీవయ్యగారు నిన్న తిరుమలైనుంచి ఇదటకువచ్చి రహదారి బంగళాలో మకాం చేశారు. కలెక్టరు ప్రభృతులు వారిని కలసికొన్నారు. పేదప పోలీసు మైదానానికివెళ్లి పోలీసు అగ్నిమాపకదళాల వ్యాయామ ప్రదర్శనలు, ఆటలపోటీలు తిలకించి బహుమతు లొసంగారు. ఈ ఉదయం కర్నూలు వెళ్లారు.

హరిజనవిద్యార్థి వసతి గృహాలకు గ్రాంటు

హరిజన సంక్షేమశాఖ మంత్రికి విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 19: హరిజన విద్యార్థి వసతిగృహాలు నెదురొక్కుంటున్న సమస్యలను వివరించుతూ అఖిలభారత వ్యవసాయకూలీ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి వి. సి. కేశవరావుగారి నాయకత్వాన ఒక రాయబార వర్గంవారు హరిజన సంక్షేమశాఖమంత్రి డి. సంజీవయ్యగారికొక విజ్ఞప్తి సమర్పించారు. ఆవిజ్ఞప్తిలో ఇలాఉన్నది:

"ఆంధ్రలో సుమారు నాలుగువందల హరిజన విద్యార్థి వసతిగృహాలున్నవి. వాటిలో ఎక్కువభాగం స్వార్థరహితులయిన ప్రజాసేవకుల యాజమాన్యంలో ఉన్నవి. వీరు అనేక ఇబ్బందులనుఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఈవసతిగృహాలకు యిచ్చేగ్రాంటులు నాటి లోవుండేవారికి పూర్తిగా భోజనం పెట్టటానికి చాలడంలేదు. వేలాది రూపాయల వేతనాలు తీసుకొంటున్నవారితోసహా ఉద్యోగులందరికీ కరువుభత్యం ఇస్తున్నారు. అయినా ఉద్యోగులలో అవినీతి తగ్గలేదు. ఒక్కొక్క విద్యార్థికి నెలకు 15 రూపాయల చొప్పున ప్రభుత్వం యీవిద్యార్థి వసతి గృహాలకు గ్రాంటుఇస్తుంది. యీ పరిమితి గ్రాంటుతో చాకలినీ, వంటమనిషినీ నియమించాలి. పరిస్థితులు ఇలావుండగా వాటిలో ఉండే విద్యార్థులు అప్పుడప్పుడు మేనేజర్లపై తిరుగుబాటుచేస్తూ ఉంటారు. ఈ ఆర్థిక సౌకర్యంతో మేనేజర్లు ఒకచెంప విద్యార్థి వసతిగృహాలను నడుపుతూ మరొకచెంప తిమ్మైజరిగే దుష్ప్రచారాన్ని ఎదుర్కొనవలసి వస్తున్నది. ఇవన్నీ ఇలా ఉండగా మేనేజర్లు గ్రాంటును దుర్వినియోగంచేస్తున్నారన్న దుష్ప్రచారం ప్రబలుతున్నది. రాష్ట్రంలోని నాలుగువందల హరిజన విద్యార్థి వసతిగృహాలూ సక్రమంగా నిర్వహింపబడుతున్నవనడంకూడా సమంజసం కాదు. అయితే కొన్ని వసతిగృహాలు సక్రమంగా నిర్వహింపబడకపోవడానికి కారణాలను తెలుసుకోవడ మవసరం. ప్రతితాలూకాలోను ప్రభుత్వోద్యోగులున్నారు. వీ ప్రభుత్వోద్యోగి అయినా సరే ఎప్పుడయినా సరే ఒక విద్యార్థి వసతిగృహాన్ని తనిఖీచేసి తన సూచనలను ప్రభుత్వానికి పంపింపవచ్చు. కాని ఎవరో కొద్దిమంది ఉద్యోగులుమాత్రమే విద్యార్థి వసతిగృహాలను తనిఖీచెయ్యడం జరుగుతున్నది. వసతిగృహాల మేనేజర్లు అభ్యర్థించినా కూడా వసతిగృహాలను తనిఖీచెయ్యడానికి కొంతమంది ఇన్‌స్పెక్టర్లు నిరాకరిస్తున్నారు. మా మాటలు సుర్యాదలన్నీ జరక్కపోతే వసతిగృహం సరిగా నిర్వహింపబడడంలేదని ఇన్‌స్పెక్టర్ల నివేదికలో సూచిస్తారు, సుర్యాదలన్నీ జరిగితే వసతిగృహం చక్కగా నిర్వహింపబడుతున్నదనీ దానికి ఇంకా ఎక్కువగ్రాంటుఇవ్వాలనీ సూచిస్తారు ఈ యేడు వసతిగృహాలను ప్రారంభించి రెండు నెలలు దాటింది. నిబంధనల ప్రకారం మొదటి మూడు నెలల గ్రాంటు జూలై మొదటి వారంలోనే యిచ్చి ఉండవలసివున్నా ఇంతవరకూ ఇవ్వలేదు. గ్రాంటు రానందున కొన్ని వసతిగృహాలను మూసివెయ్యాలని కొందరు మేనేజర్లు అనుకొంటున్నారు. హరిజనులకు సహాయం చేస్తున్నామంటున్న ప్రభుత్వం యీ విషయంలో మౌనం వహించింది. ఈవిషయంలో ఇటీవలనే ఒక జిల్లా కలెక్టరుకు చెప్పాము. కాని, ఆయన యీ సమస్య సమగ్రంగా గ్రహించాడన్న నమ్మకం మాకు కలగలేదు. తనిఖీ అయితేగాని గ్రాంటు ఇవ్వడానికి వీలులేదన్నారు. వసతిగృహాల ఖాతాలను ప్రభుత్వ ఆడిటర్ ఆడిట్ చేస్తారు. డబ్బు చట్టవిరుద్ధంగా ఖర్చు చేస్తే సొంత ఆస్తినుంచి ఆ డబ్బు చెల్లిస్తానని ప్రతి మేనేజరు చేత బాండు వ్రాయించుకొంటారు. తనిఖీ అయితేగాని గ్రాంటు ఇవ్వడానికి వీలులేని పక్షంలో మేనేజర్ల చేత వ్య

"కూచిపూడి నాట్యకళా కేంద్రంగా రూపొందాలి"

ఢిల్లీలో ఒక కళా ప్రదర్శనం ఇవ్వాలని శ్రీ అనంతశయనంగారి సలహా

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 18: సంగీత్రియమైన నాట్య ప్రదర్శనాలు జరిగే కూచిపూడి గ్రామం ఒక నాట్యకళా కేంద్రంగా రూపొందేటం ఎంతో అవసరమనీ, అందుకు తగు చేత కైంకర్యమూ కృషి చేయగలమని వాగ్దానం చేస్తున్నామనీ, సంగీత్రియ సాంప్రదాయాలతో, అందులో సంప్రదాయాల కనుగుణ్యంగా ప్రదర్శన పద్ధతులన్ని సంస్కరించి త్వరలో ఢిల్లీలో ఒక కళా ప్రదర్శనం చేయుటకు వీలుగా కళాకారులందరూ శక్తిమేర పొందాలనీ లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎమ్. అనంతశయనం అయ్యంగార్ కూచిపూడిలో సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ ఉద్బోధించారు.

అనాది నుండి నాట్యకళకు నిలయమై అంధ్రుల నాట్యకళా ప్రతిభకు ఒక విశిష్టతను చేకూర్చిన కూచిపూడి నాట్య సాంప్రదాయాలను పరిశీలించి తిప్పరి వ్యక్తికి సూచనలు సమర్పించు నుద్దేశముతో భారతిలోకి సభా డిప్యూటీ స్పీకరు శ్రీమాన మావళంకర్ అనంతశయనం అయ్యంగారు నిన్న రాత్రి మచిలీపట్నం నుంచి కూచిపూడికి వెళ్ళారు. శ్రీయుతులు వరదాచారి ధూర్జటి సుబ్రహ్మణ్యం, వెంపటి శివకామయ్యగారలు కూడ కూచిపూడి గ్రామం విచ్చేశారు.

కూచిపూడి కళాకారుల తరఫున శ్రీ అనంతశయనం అయ్యంగారి కొక సన్మానపత్రం సమర్పించబడింది. ఈ సన్మాన పత్రాన్ని శ్రీ అయ్యంకి తాండవకృష్ణగారు సమర్పించారు. శ్రీ చింతా కృష్ణమూర్తిగారు పుష్పమాల వేశారు. శ్రీ వేదాన్తం పార్వతీశంగారు, నృత్యగతులతో సమన్వితమగు పదాలతో శ్రద్ధాంజలిగా సమర్పించుచున్నారు. ఈ సన్మానపత్రంలో కూచిపూడి నాట్య సాంప్రదాయమును ఆంధ్రుల నాట్యసంపదను పోషించి కూచిపూడి ఒక కళాకేంద్రంగా రూపొందునట్లు కృషిచేయవలయునని విజ్ఞప్తిచేశారు.

అనంతరం భామాకలాపంలోని కొంత భాగమును శ్రీ ప్రహ్లాదరావుగారు ప్రదర్శించారు. శ్రీ వేదాన్తం పార్వతీశం, సీతారామాంజనేయులు గారలు శివపార్వతుల నాట్యం చేశారు. శ్రీ పసుమర్తి వేణుగోపాలశర్మగారు సుభద్రగోపాల పదాన్ని అభినయించారు. తరువాత ప్రహ్లాద నాటకమునుండి కొంత భాగము ప్రదర్శింపబడింది. శ్రీ మహంకాళి సత్యనారాయణ ప్రభృతులు యిందు పాల్గొన్నారు. నాట్య విద్య నేర్చుకుంటున్న కొందరి బాలురు నృత్యమును కూడ విద్యాసమును పరిశీలించి యీ నాట్యసాంప్రదాయ విశేషమును, తంజావూరు, మణిపురి, కథక్ కథకళి సాంప్రదాయములకును కూచిపూడి నాట్య సాంప్రదాయములకుగల తారతమ్యముల వివరంగా తెలుసుకున్నారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ తమ సమాధానంలో తరతరములుగా ఈ కూచిపూడి గ్రామస్థులందరి పలవృత్తిగా వికసించి భాగవతపురాణంలోని కొన్ని కథలు పేరిణములతో కూచిపూడిలోని ప్రతి బాలుడును గట్టి కట్టి నాట్యవిద్యనుపాసించి ఆంధ్రుల విశిష్టతను ప్రకటించిన యీ నాట్య విద్య యీనాడు ప్రజలందరికీ ప్రత్యక్షముగా ఉన్నదని, ప్రభుత్వమువారు క్రమేణా జోక్యించి నిరవధికతలకు దిగజారి సుప్రసిద్ధి నాట్యకార్యములు నశింపకుండ విరుత్సాహంతో జీవనోపాధి కింతలు పడుచు మరుచు కొంటూ ప్రచారపరచు మన్నామనియు, యిట్టి కార్యపరిస్థితులలో కూడ యిట్టి అనమ్రతల పరిస్థితులలో కనీసము యిట్టి సభాక్రియలను నాట్యప్రదర్శనములు చేయుటం తెలు కెంతో ఆనందం కలుగుచేసిందన్నారు.

వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. శ్రీ అయ్యంగార్ కూచిపూడి గ్రామ ప్రజల కొక సాయంత్రం కలిగించింది.

లలితకళాభివృద్ధి ప్రాధాన్యం

యిందరులో అనంతశయన సంగారి ప్రసంగం

బందరు, ఆగస్టు 18: దేశంలో లలిత కళలను అభివృద్ధిపరచవలసిన ఆవశ్యకతను శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇక్కడ నిన్న నొక్కి వక్కాణించారు.

లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ మావళంకర్ అనంతశయనం అయ్యంగారు ఇక్కడకు నిన్న సాయంత్రం సుంటూరునుంచి వచ్చారు. స్థానిక పౌరులలో వీరికి ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ జెనరల్ మేనేజరు డి. సుబ్రహ్మణ్యంగారు స్వాగతమిచ్చారు. వీరి గౌరవార్థం ఆంధ్ర ఇన్సూరెన్సు హాలులో సన్మానసభ జరిగింది. హరినాగభూషణం, వారణాసి బ్రహ్మయ్యగారలు పరిచయం చేయబడ్డారు. తెనేటి విందు అనంతరం శ్రీ అయ్యంగార్ మాటలాడుతూ ప్రజా ప్రభుత్వాల స్థాపనతో లలితకళల పోషణాధారం స్థూర్తిగా ప్రజలమీదపడిందనీ, అందుకే కేంద్ర ప్రభుత్వం అఖిల భారతి అకాడెమీని నెలకొల్పి వాటి అభివృద్ధికిపూనుకున్నదనీ, ఆంధ్రలోని ప్రముఖ కళాకారులను ఆ అకాడెమీ సభ్యులుగా చేయుటకు తాము తలపెట్టినట్లు తెలియజేశారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ గత సాయంత్రం హిందూ కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ సి. బాలకృష్ణశాస్త్రిగారు విద్యార్థులకు ఎరుక పరిచారు. అక్కడ మాటలాడారు. జాతీయ కళాశాలను ఇవాళ సందర్శించారు. ప్రిన్సిపాల్ ఎస్. టి. జి. వరదాచారిగారు విద్యార్థులను, సిబ్బందికి పరిచయం చేశారు. కళాశాలలో ప్రవేశించిన విద్యార్థులు పార్టీరాజకీయాలలో పాల్గొనరాదని, విద్యార్థులకు బాగా కృషి చేసి తమ తమ పాఠ్యభాగాలలో సిద్ధహస్తులు కావాలనీ, ప్రస్తుత తిరాల వారు జాతిని అన్ని విధాల బలపర్చటానికి కృషి చెయ్యాలనీ, సాంకేతిక నిపుణులుగా, పరిపాలనాధికులుగా తయారయి, దేశాభ్యుదయతలను నిర్వహించ సంసిద్ధులు కావాలనీ ఉద్బోధించారు.

గోడుగుపేటలోని సాంగవేద పాఠశాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న సంస్కృతి, వేద సంస్కృతి ప్రచారాన్ని పరికించారు. తిరిగి ఆంధ్ర పైంటర్స్ కంపెనీని సందర్శించారు. టి. ఉమామహేశ్వరరావు, వి. సుబ్బారావుగారలు పక్కనే వుండగా, లేయీరయిన వస్తువులను వారికి నామించారు. (స్వ. వి.)

అధిక ధాన్యోత్పత్తి

బహుమానం

సేలం, ఆగస్టు 19: వారూరు తాలూకా వెంకటపసుద్రం గ్రామ పెద్ద శ్రీ యెస్పగౌండరు 1953-54 సంవత్సరం ధాన్యపుపంట పోటీలలో జిల్లాలో మొదటివాడుగా వెళ్ళినట్లు జిల్లా వ్యవసాయోద్యోగి ప్రకటించారు. ఆయన ఎకరానికి 7605 పౌన్లు ధాన్యం పండించారు. 50 రూపాయల విలువచేసే పంచాంగపతి కొన్ని పట్టీలను ఆయనకు ఇచ్చుటం కు త్వరలో ఒక బహిరంగసభ ఏర్పాటుచేస్తారు.

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి

తిరుపతి దేవస్థానంబోర్డు నిర్ణయం

తిరుపతి, ఆగస్టు 18: వ్యవసాయానికి సరాలకు విద్యుచ్ఛక్తిని మామూలు రేట్లుకు, వాడకస్థితివంతులు రాబోవచ్చే ప్రాతిపదికగా ముందుబోరు నుండూరు తీసుకుండా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇవ్వవచ్చని అధికారం ఇస్తూ, యీ విషయంలో ఆర్. నాదమునిరెడ్డిగారి సూచనను ఆమోదిస్తూ తిరుమల-తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల బోర్డు నిన్న ఇక్కడ తీర్మానించింది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు బోర్డు ఆమోదాన్ని తిరస్కరిస్తూ సమావేశంలో పాల్గొనేవుతకే లోబడే యీ ఏర్పాటు చెయ్యాలి.

తిరుమల తిరుపతి దేవస్థానాల ధర్మకర్తలబోర్డు నిన్న సాయంత్రం తిరుమలలో బి. సోమయ్యగారి అధ్యక్షతన సమావేశమైంది. పి. సూర్యచంద్రరావు, పి. సూర్యనారాయణ, ఆలపాటి వెంకట్రామయ్య, జి. సుబ్బారావు, టి. ఎల్. నరసింహరాజు, ఆర్. నాదమునిరెడ్డి, జి. అప్పలస్వామిగారలు హాజరైనారు. ముగ్గురు సభ్యులు హాజరుకాలేదు.

తీర్మానాలు

బోర్డువారు ఈ క్రింది తీర్మానాలను కూడా ఆమోదించారు: (1) గత అయిదేళ్ళుగా దేవస్థానంలో నిర్మించబడిన భవనాల పనులను తిరిగి చేయటానికి, ముందు బంగాలనిన నిర్మాణాలకూ ఉపయోగపడేలాగ భవనాల నిర్మాణానుభవం గల ఒక సీనియర్ ఇంజినీర్‌ను రాష్ట్ర ప్రభుత్వం తమకు ప్రత్యేకించాలని కోరవలెనని. అందనాలు, వెచ్చాలు - మెజర్ మెంట్సును ప్రభుత్వ పి. డబ్ల్యుయు. డి. ఇంజినీర్లు పరిశీలించాలని, ఈ విషయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తగినచర్య తీసుకోవాలనీ కోరారు. (2) తిరుమల దేవాలయం చుట్టూ గల నాలు రోడ్లకు రు. 40,000 లు మంజూరు చేశారు. (3) కొన్ని మునిసిపల్ రోడ్ల నిర్వహణను తాము తీసుకునే విషయాన్ని టి. టి. డి. బస్సుపన్నుల తగ్గింపును గురించి ప్రభుత్వం మంచి ఉత్తర్వు వచ్చేదాక అమలు చేశారు. (4) కె. ఆదికేశవులు నాయుడు గారు మంగాపురంలోని కళ్యాణ వెంకటేశ్వరదేవాలయ నిర్వహణను దేవస్థానం బోర్డు తీసుకోవాలన్న దరఖాస్తు విషయాన్ని చర్చించి, ఈ విషయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిప్రాయాలను తెలపమని కోరారు. (5) దేవస్థానానికి చెందిన అన్ని మతసంస్థలలో ప్రతి రోజు పదిహేను నిమిషాలు ప్రార్థనలు, లేదా మతబోధ, వారానికి ఒకసారి మతచర్చలు జరపాలన్న ఆలపాటి వెంకట్రామయ్యగారి విజ్ఞప్తిని పరిశీలించి, ఈ విషయంలో ఒక స్కీమును తయారు చేయవలసిందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును కోరారు. (6) దేవస్థానంలోని అన్నిశాఖలలో ఉద్యోగులను నియమించటంలో ప్రభుత్వ కులాల వారీ నియామక ఉత్తర్వు ప్రకారం షెడ్యూల్డు తరగతుల, నిమ్నజాతుల వారినే నియమించాలని బి. అప్పలస్వామిగారు ఒక తీర్మానాన్ని సమావేశం ముగిసేముందు ప్రతిపాదించారు. ఈ విషయాన్ని ఆ ప్రభుత్వ ఉత్తర్వు సిద్ధంగా లేనందున, రాబోయే సమావేశానికి వాయిదా వేశారు. స్వ. వి.

కడపనుండి ఒంగోలుకు రైలుమార్గం

రెండవ పంచవర్ష ప్రణాళికలో నిర్మించాలనివిజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

మిరియాలగూడెం, ఆగస్టు 19: ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కడప నుండి నంద్యాల, కర్నూలు, గిద్దలూరు మీదుగా ఒంగోలుకు రైలుమార్గాన్ని నిర్మించి, ఆ ప్రాంతపు ప్రజల కోరుకున్న ఆంధ్రదేశానికి ప్రయాణికులను సంఘం వారు ఒక తీర్మానం చేశారు.

100 మైళ్ళకు తక్కువ యిన ఈ రైలుమార్గం వలన కడప జిల్లా సరక్కారు జిల్లాలతో కలుపబడి వర్తక వ్యాపారుల విషయంలో ఎంతో సులువు కలుగుతుందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ రెండు కోట్ల ఖర్చుతో గూడూరు కృష్ణపట్నం మీటరు గేజి మార్గాన్ని బ్రాడ్ గేజిమార్గంగా మార్చటం శుద్ధదండుగని పేర్కొంటూ, దీనివలన ఆంధ్రప్రజలకు ప్రయోజనం హెచ్చుగా లేదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. కడప-ఒంగోలు (బ్రాడ్ గేజ్) మార్గాన్ని వేసినట్లయితే ఈ మార్పులను కలిగించాలన్న హామీ పచ్చునని, పైగా కడపజిల్లా సరక్కారు జిల్లాతో కలుపబడి అభివృద్ధికి వీలవుతుందని గూడా ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

భారత జాతీయ పతాకకు ఆంధ్ర ప్రజల శ్రద్ధాంజలి

గ్రామగ్రామాన స్వాతంత్ర్యోత్సవ ఉరేగింపులు సభలు

సర్వరాపుపేట

భారత స్వాతంత్ర్య దినసందర్భములో స్థానిక ప్రభుత్వ కార్యాలయముల పైనేనూ, పట్టణ ముఖ్యప్రదేశముల యందును జాతీయ పతాకములను ఎగుర వేసారు. పట్టణ కాంగ్రెస్ వారి అధ్వర్యమున శ్రీ కొసు పెంగలరెడ్డిగారు పట్టణములో పతాక ఆవిష్కరణోత్సవము జరిపారు. సాయింత్రం జరిగిన బహిరంగసభకు శ్రీ కొసు బ్రహ్మానంద రెడ్డిగారు అధ్యక్షత వహించారు. క్రీయుతులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, శ్రీ గిరిరాజు రంగారావు, పి. రంగనాయకులు, షేఖర్ మహమ్మద్ వల్లిగారలు ఉపన్యసించారు. అధ్యక్షులవారు స్వతంత్ర భారతిలోనూ ప్రభుత్వము సాధించిన విజయాలను సమీక్షించారు.

విజయవాడ

విశ్వబ్రాహ్మణ సంఘము వారు, డా॥ టి. యస్. ప్రకాశరావుగారి భవనమునందు సమావేశమై, భారతదేశ అష్టమ స్వాతంత్ర్య దినోత్సవమును వైభవముగా జరిపించినారు. సంఘాధ్యక్షులు బ్రహ్మ అండెమూరి అప్పారావుగారు జండా ప్రతిష్ఠాపన గావించి, స్వాతంత్ర్యోత్సవ ప్రాధాన్యతను వివరించినారు. సుందరపు సత్యాచార్య కవిగారు జాతీయ గీతగానము చేసినారు. డా॥ ప్రకాశరావు, కంభాన సన్నేశ్వరరావు ప్రభృతులు ఉపన్యసించినపిదప, కార్యదర్శి శ్రీ జగ్గావాత్రుని వీరభద్రాచార్యులుగారి వందనములతో సభ ముగింపబడినది.

సోంపేట

స్వతంత్ర దినోత్సవము, సోంపేట పంచాయతీబోర్డువారు వైభవంగా నిర్వహించారు. కాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. దాసన్నగారి సమక్షమున చైర్మన్ రామస్వామిగారు జాతీయపతాకోత్సవము, పంచాయతీబోర్డు ఆవరణలోనూ, కేడియోపార్కులోనూ జరిపారు. విద్యార్థులతో బోర్డు సభ్యులను పురప్రముఖులను ఊరేగింపు జరిపిన పిమ్మట విద్యార్థులకు అప్పారావుగారు పిప్పరమెంట్లు పంచిపెట్టారు. శ్రీ జి. రాజేంద్రప్రసాదుగారు అల్పాహారము విందూ సంగారు. మార్కెట్టులో వర్తకులు పేదలకు అన్నదానము చేశారు. సాయంకాలము కేడియోపార్కులో దీపములు అందముగా వెలిగించారు.

పటమటలంక

ప్రకృతి చికిత్సాలయమున పస్తుతు స్వాతంత్ర్య వార్షికోత్సవము అత్యంత వైభవోపేతముగ జరగినది. శ్రీమతి యాదాటి వనజాతమ్మగారు ప్రార్థన జేసిన పిమ్మట పదవ వ్యవస్థాపకులు డా॥ సీతారామావధూతిగారు, జాతీయ పతాకమునెగురవేసి ఉపన్యసించారు. శ్రీ భోగవల్లి, శ్రీ చిత్రపు సుబ్బారావు పంతులు, డా॥ శ్రీ అవనిగడ్డ పాండురంగారావుగార్లు తదితరులు ఉపన్యసించారు. శ్రీ అవనిగడ్డ పూర్ణచంద్రరావుగారు బాబూజీ, జాతీయపతాకలపై పద్యములు చదివారు. మంగళహారతులైన విదప ఫలాహారములు పంచిపెట్టబడెను. అనంతరము కార్యక్రమము జయప్రదముగ ముగింపబడెను.

పాలకొల్లు

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున 7 గంటలకు పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిరిశెట్టి చిన వెంకటేశ్వరరావుగారిచే జండా కాకువద్ద పతాక ప్రతిష్ఠాపన చేయబడినది. 8 గంటలకు శ్రీ కీ. రా. రామ రామలింగేశ్వర స్వామివారి దేవాలయమునందు అభిషేకములు జరిగినవి.

రాత్రి 8 గంటలకు బొండాడ వారి కోట్లవద్ద శ్రీ చుండూరి వెంకటవారాయణరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది: శ్రీ వేనుని సత్యనారాయణ శ్రీ పరకాల శేషావతారం, శ్రీ చేబ్రోలు వెంకటసుబ్బారావు, పట్టాభిరామయ్యగార్లు ఉపన్యసించారు. శ్రీ వీరాస్వామి రాజాగారు ప్రసంగించిరి. మామిడి సోమేశ్వరరావుగారి వందనములతో సభ ముగిసినది. అనంతరం వాపసునాటిక ప్రదర్శింపబడినది.

వినయాశ్రమం

శ్రీ స్వామి సీతారాంజీ అధ్యర్యమున కొండావందనం గావించబడెను.

మధ్యాహ్నం 2 గంటలకు కొత్తూరు తిలక్ జాతీయ నవీన విద్యాలయాధిపతి ప్రాంగణములో శ్రీ కిరి వెంకట సుబ్బారావుగారి అధ్వర్యమున కొండా ప్రతిష్ఠాపన జరుపబడినది. అచ్చట జరుపబడినసభకు శ్రీ స్వామిజీ అధ్యక్షత వహించారు. శ్రీ చింతమనేని భావయ్యచౌదరిగారు స్వాతంత్ర్య దినోత్సవప్రాధాన్యతనురించి విపులముగా ప్రసంగించారు. శ్రీ తుమ్మల బసవయ్యగారు ప్రసంగించినమీదట శ్రీ కిరి వెంకట సత్యనారాయణగారి అభివందనతో సభ ముగిసినది.

పిల్లలకు మిఠాయిలు, పప్పు బెల్లాలు పంచారు.

తాడేపల్లిగూడెం

స్వతంత్ర్యదినోత్సవ సందర్భమున వివిధ కార్యాలయములపై జాతీయ పతాకములు ఎగురవేయబడెను.

ప్రభుత్వ నవీన విద్యా శిక్షణాలయ విద్యార్థులు, విద్యార్థినులు అతిముఖ్యమైన చౌరస్తాలో పతాకస్వాతంత్ర్య దినోత్సవము జరిపిరి. ఈదయం మంగళ వాయిద్యములతో పురవీధులను ఊరేగింపు జరిపారు. 8 గంటలకు జండా ఆవిష్కరణ జరిగెను. 8 గంటలకు కవుమాన సేవకులు ప్రదర్శించారు. ధర్మపతి శివాజీ బుర్రకథ గానం చేశారు. శ్రీ కొవ్వూరి విశ్వనాథ శాస్త్రిగారియధ్యక్షతను బహిరంగసభ జరిగినది. శ్రీ పెలువలి పిల్లాజగారు స్వతంత్ర భారతలోపలిలో ప్రజల, విద్యార్థుల కర్తవ్యమును వివరించి తెలియజేశారు. అటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల కొసంగారు.

మార్టేరు

యస్. వి. జి. హైస్కూలునందు శ్రీ నూకలర్జి సత్యన్నారాయణగారు జాతీయ కెండాను ఆవిష్కరించారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. మార్టేరులోని ఎలిమెంటరి పాఠశాలల విద్యార్థులు, జాతీయ జండాలు చేతబుచ్చుకొని నగర సంకీర్తన చేశారు. పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ కర్రి వెంకట రెడ్డిగారు పంచాయతీ ఆఫీసులో జాతీయ కెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు శ్రీ జి. సుబ్బారావు గారి యధ్యక్షతతిన బహిరంగసభ జరిగినది. శ్రీ వెలగల కొండారెడ్డిగారు సభను ప్రారంభించారు. జిల్లా కాంగ్రెసు సభ్యులు జుత్తిగ సాహేబు కెట్టిగారు గీత కార్మికుల సత్యాగ్రహసూచుపట్లతీవ్ర నిరసనను తెలియజేసినారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

తిరుపతి

రాయల్ థియేటరు ఫిర్కాగ్రామాల తరఫున శ్రీ రుద్రయ్యగారు రంగారెడ్డి, ఉపముఖ్యమంత్రిని కలుసుకొని యీ ప్రాంతము 8 సంవత్సరములుగా క్షామ బాధ ననుభవించు చున్నదనిన్ని, యీ ప్రాంతములోని అమ్మగారిచెఱువు వరదకొల్పు మరమ్మతు చేయలేదనిన్ని, రాయల్ చెఱువు, అమ్మగారిచెఱువులు సక్రమముగా లేనందున నే బావులలోనికి నీరు రాక యీ ప్రాంతము క్షామ మనుభవించు చున్నదనిన్ని, యీ ప్రాంతములోని అన్ని అప్పులను, శిస్తు బాకీలను ఫసలీ ఆఖరువరకు వాయిదా యిప్పించవలెననిన్ని, యీ ప్రాంతమున నిలిచిపోయియున్న నుట్టి రోడ్డుపని ప్రారంభింపవలె ననిన్ని, ఒక చిన్న ఆస్పత్రి నిర్మింపవలెననిన్ని విజ్ఞప్తి చేసి మెమొరాండమును సమర్పించారు. మంత్రిగారు సావధానంగా విని త్వరలో యీ ప్రాంతంవచ్చి మాంచి తిరుగుతిని సహాయ పడగలమని వాగ్దానం చేశారు.

అక్టోబరు 29 న అసెంబ్లీ సమావేశం

కర్నూలు, ఆగస్టు 18: ఆంధ్ర శాసనసభ అక్టోబరు 29 వ తేదీ సమావేశమవుతుందని ఈ వేళ ఇక్కడ అధికారిత్యా ప్రకటించబడింది. (పి. టి. ఐ)

రాష్ట్రం మొత్తంమీద 1172 మంది అరెస్టు

సత్యాగ్రహ కారణంగా

కర్నూలు, ఆగస్టు 19: ఆంధ్రలో జరుగుతున్న వివిధ సత్యాగ్రహంలోనూ రాష్ట్రంమొత్తంమీద ఈ నెల 18 వ తేదీ సాయంకాలం వరకూ 1172 మంది అరెస్టు అయినట్లు ఇవాళ ఇక్కడ అధికారిత్యా తెలిసింది.

కడిలో కృషిక్ పార్టీ నాయకత్వాన జరుగుతున్న సత్యాగ్రహంలో 519 మంది కమ్యూనిస్టుల ప్రాబల్యంలో ఉన్న ఆంధ్రరాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘంవారు ప్రారంభించిన ప్రత్యేక దర్శన కొరకు గాను 570 మంది, ప్రజాసోషలిస్టు నాయకత్వాన జరుగుతున్న సత్యాగ్రహంలో సుమారు 80 మంది అరెస్టు అయారు రొంపేరు సత్యాగ్రహంలో దాదాపు 12 మంది అరెస్టు అయ్యారు.

గుంటూరు తాలూకాలో 36 మంది అరెస్టు

గుంటూరు, ఆగస్టు 17: ఆంధ్ర రాష్ట్ర గీతపనివారి యూనియన్‌కు చెందిన 36 మంది గీతపనివారు ఆగస్టు 15 వ తారీఖున గుంటూరు తాలూకాలోని సేకూరు, పెలపాడు, గరువుపాలెం గ్రామములలో మూడుదినాలుగా ప్రత్యక్ష దర్శనగా తాటిచెట్లు గీచి మద్యపాన నిషేధచట్టము నుల్లంఘించినందులకు అరెస్టు చేయబడినారు. కల్లు గీయుటకు తాటిచెట్లబద్దకు వెళ్ళినపుడు సర్కిల్ ఇన్స్పెక్టరు పక్కీరు అహమ్మద్ సబ్ ఇన్స్పెక్టరు టి. ధర్మయ్యగారలు వారిని అరెస్టుచేశారు.

అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ సి. వి. సుబ్బయ్య పంతులుగారు కేసు విచారించి 31 మందికి రెండేళ్లు కఠిన శిక్ష విధించి రేగురు పిల్లలయినందున మందలించి విడిచిపెట్టారు.

బీమవరంలో శిక్షలు

భీమవరం, ఆగస్టు 18: మద్యనిషేధిక్కరణ సందర్భంగా కొణితివాడ గ్రామంలో ఈతచెట్లు గీత గీయుటానికి ప్రయత్నించిన చేరానికి 39 మందికి సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ (న్యాయశాఖ) పి. సత్యానందసాగర్ గారు 3½ సంవత్సరాలశిక్షవిధించారు. 11మందిని పిల్లలుకావటంవల్ల మందలించారు.

పంచాయతీ అధ్యక్షునికి ఏడాదిశిక్ష

తెనాలి, ఆగస్టు 18: మద్యనిషేధచట్టాన్ని ధిక్కరించి తాటిచెట్లు గీతగీసినందుకు మంచికలపూడి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ యార్లగడ్డ రాజుగారుతోసహా మొత్తం 12 మంది మరో 11 మందిని తెనాలి అదనపు ఫస్టుక్లాస్ మేజస్ట్రేటు శ్రీ జి. అయ్యయ్యగారు విచారించి ఒక్కొక్కరికి ఏడాది కఠినశిక్ష విధించారు. శిక్షలు విధించబడినవారిలో తాడిబోయిన సుబ్బారావు, షేక్ నూర్ హుస్సేన్ గార్లు కలరు. (స్వ. వి.)

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

బుధవారం 25-8-54 — 60 పేజీలు వెల 4 అణాలు

ఈ వారం విషయాలు

మణి లేని నాగిని — "రమణ శ్రీ"
అక్కచెల్లెళ్ళ చట్టములు — సి. ధర్మారావు
పిల్లిప్రాణం — బుద్ధవరపు రామకృష్ణ
తప్పనిసరిగా, కొత్తబ్రాంచి — రాసిపంట్
అబద్ధాలలో నిజాసిజాలు — ఉషారాణి
నేటి స్వయంవరాలు (వనితాలోకం) — అన్నపూర్ణ
వనంగకోలం, (వనితాలోకం) ఇల్లిందల సరస్వతీదేవి
బాబు బుద్ధిమంతుడు — కొమర్రాజు వసూనాంబ
బుద్ధిబలం, చేతిబలం — కొంపల్లి బజ్జీనందిరావు
పిచ్చిరుక్కు (గేయం) — భాస్కరం, ప్రభాకరం
ఇటాలియన్ చిత్రాలు — ఇల్యా ఎప్రెసిబర్గ్

ఇవిగాక కాలమానం, స్వయంసిద్ధ, అన్నా-చిన్నా, విజ్ఞాన వీధులు, చిత్రాలు, సినిమా వగైరా.

ఇండియాలోని దేశీయ సబ్బుకు క్రొత్త పరిమళముతో గూడిన క్రొత్త ఆకారము

Reg.

చిట్టచివర తుంపుపరకు నూతన పరిమళము

మన దేశములోని చాలా మంది స్త్రీ పురుషుల అభిరుచి ననుసరించి, పుష్కలముగా నురుగునిచ్చి మిక్కిలి పరిశుభ్రమైన యీ గట్టి సబ్బు, దాని యొక్క నూతన సువాసన శాశ్వతముగా నిలిచియుండు నిటుల యంత్రములతో చుట్టబడిన రాగితములతో లభించుచున్నది.

మీ ఆదరణతో మేము దేశసేవ చేయుచుండ గలము. క్రొత్త వత్తి సబ్బులో లోపములుంటే మాకు తెల్పుడు.

స్వదేశీ మరియు శ్రేష్ఠమైనది

INDIA'S POPULAR SOAP VATNI

గోద్రెజ్ వారి వత్తి

రిజిస్టర్డు

వెజిటబుల్ నూనెలతో సబ్బులు తయారుచేయు

I ఇండియన్ S సోప్ అండ్ T టాయ్

100% భారతీయ యాజమాన్యం

A అతిపురాతనమైన సబ్బులు.

ఇండియన్ బ్యాంక్ లి॥

(స్థాపితం: 1907)

హెడ్ ఆఫీసు: నార్త్ బీచ్ రోడ్డు మద్రాసు-1.

లోకల్ ఆఫీసులు

ఎస్ప్లనేడ్, సౌకార్ పేట, ఎగ్మూరు, చెట్‌పట్, తిరువళిక్కేణి, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, గాంధీనగర్, త్యాగరాయనగర్, పరసువాకం, పెరియమెట్టు, రాయపురం, ఆళ్వార్ పేట, తేనాంపేట & తాంబరం (సబర్బన్) దక్షిణఇండియా యందంతటనూ, బొంబాయి, న్యూఢిల్లీలోను బ్రాంచీలు, సబ్ ఆఫీసులు గలవు.

మూలధనము

అనుమతి పొందినది రు. 1,00,00,000
చందా వేసినది రు. 72,00,000
చెల్లించినది రు. 57,80,000
రిజర్వు & ఇతర ఫండ్సు రు. 76,00,000
డిపాజిట్లు (31-12-53 న) రు. 21.85 కోట్లు

అన్ని రకములైన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును.

యస్. గోపాల అయ్యర్, (No. 1.) సెక్రటరీ.

జైహింద్ క్రాస్‌వర్డు

మద్రాసు-2.

నెం. 165 పోటీకి అఫిషియల్ వినింగ్ లైన్

1 2 2 2 1 2 1 2 1 1 2 | 2

కలెక్టర్లు ప్రతిచోటా కావలెను.

కావలెను

నిరామకొలములో, పెట్టుబడి లేక రు. 100/- నుంచి 800/- సంపాదించండి. వివరాలు ఉచితం. Girson Knitting Works, Ludhiana-2.

టెండరు నోటీసు

చుండూరు గ్రామ పంచాయతి.

(తెనాలి తాలూకా)

సీలువేయబడిన టెండర్లు పైగ్రామ పంచాయతి ఏరియాలో నున్న బజార్లన్నింటిని గ్రావెలు చేయుచు బజార్లయిరు ప్రక్కల యినుక వేయుటకు మూరు రు. 10,260/- రూపాయలకు ఎస్టిమేటు చేయబడిన వాటికి యీక్రింద వ్రాయబడినవారిచే 24-8-1954 మంగళవారము పాయంకాలము 3 గంటలకు చుండూరు గ్రామపంచాయతి కార్యాలయములో తీసుకొనబడును. డిపాజిట్ 5% టెండరుతోపాటు చెల్లించవలెను. అదనపు హామీకి రు. 500/- కట్టవలెను. టెండరు వివరములు పదరు కార్యాలయమునుండి తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామపంచాయతి, చుండూరు.
16-8-54. (తెనాలి తాలూకా)

ప్రకటన

ఈ క్రింది గుర్తులు గల నా కూమారుడు యీ నెల 5-వ తేదీ ఇల్లు విడిచి ఎటికో వెళ్ళినాడు. ఆయనకి తెలిసిన వారు ఈ క్రింది నా అడ్రసుకు గాని, ఒంగోలులో డాక్టరు జి. రాఘవాచార్యులుగారికి గాని తిక్కుణమే తెలియపరచినయెడల కృతజ్ఞతతో వారి ఖర్చులు పంపగలను.

వయస్సు సుమారు 36 సం॥ పొడవు సుమారు 5'8". బక్కపలచని శరీరము, గోధుమ వన్నె చాయ, తలవెంట్రుకలు, గడ్డము కొంతవరకు నెరిసినవి. గూడికట్టు కట్టుకొని కొంచెము వంగబడి నడచును గడ్డముమీద సుమారు ½ అం॥ పొడవు గల మచ్చ గలదు. కుటుంబ పైఖానసప్రాహ్మణులు, పేరు దీవి జగన్నాథాచార్యులు. దీవి హనుమాచార్యులు,
ఇనమనమెట్లూరు.
ఒంగోలు తాలూకా.

ప్రకటన

ఈ క్రింది వివరించబడిన పనులు చేయుటకు, స్టేషనరీ వగైరా సామానులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 26-8-54 తేదిన మూడు గంటలవరకు పంచాయతీ ఆఫీసులో కార్యనిర్వాహకాధికారిచే గాని వారిచే నియమింపబడిన ఉద్యోగిచే గాని పుచ్చుకోబడును. ఇతర భోగట్టా కావలసినవారు ఆఫీసుకు వ్రాసి గాని లేక ఆఫీసు పనిచేయు కాలములో గాని తెలుసుకొనవచ్చును.

పనుల వివరము.	ఎస్టిమేటు.	టెండరు డిపాజిట్టు.
1. స్వామివారి చెరువుకు వచ్చే కాలువపైన (మల్లమ్మపేటలో) కల్వర్టు ...	రు. 515/-	5%
2. రెడ్డి వీధిలో రూయి త్రవ్వుటకు ...	రు. 2420/-	డిటో
3. బస్సు స్టాండులో కల్వర్టు కట్టుటకు ...	రు. 400/-	డిటో
4. చిలకజూరు వీధి సిమెంటు రోడ్డువేయుటకు	రు. 4980/-	డిటో
5. స్టేషనరీ సామానులు		రు. 20/-
6. లైటు స్తంభములు (కర్ర స్తంభములు) ...		రు. 20/-

T. Chinnababu Reddi,
కార్యనిర్వాహక అధికారి.

బొబ్బిలి.
20-8-54.

రత్నా క్రాస్‌వర్డు

రత్నా హౌస్ బిల్డింగ్స్ వేలూరు. N.A.

1 2 1 2 ... 2 2 2 2 2 x 1

5-వ పోటీ అక్టూబరు ... లోకల్ ఫండు అకౌంట్సు, చిత్తూరు.
(1) K. C. నరసింహాచారి, ... టైపిస్టు రైటర్, నుంగంబాక్కం.
(2) D. K. బాలసుబ్రహ్మణ్యం, ... B. A., B. T., ఉరవకొండ.
(3) సామ్యుయేల్ T. పాండియరాజ్, సెయింట్ జాన్స్ కాలేజ్, వేలూరు.
(4) ఆఫీసు సూపరింటెండెంట్, వేలూరు.
(5) సెలూన్, మార్కెట్ రైట్ వెస్ట్ టెంపుల్ ... తిరుపత్తూర్.

4-వ పోటీ బహుమతి వివరాలు.
1-వ బహుమతి రు. గురు ... ఒక్కొక్కరికి రు. 12
ఒక తప్పుతో ఎంట్రీకి 1889 మంది ఒక్కొక్కరికి రు. 0-10
2 తప్పులతో : 2403 మంది ... ఒక్కొక్కరికి రు. 0-6-0

రేడియో

ఆదివారం, ఆగస్టు 22

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగున వా. 7-15 మద్రాస్ బి పలె 7-30 ఎవలె 8 ఆంగ్లమున వా.

మ॥ 1 మద్రాస్ పలె 1-30 ఎవలె 1-40 హిందీ వా. 1-50 తెలుగున వా.

సా॥ 4 బొమ్మరిల్లు 5-30 షేక్ మస్తాన్-క్లారినెట్ 6 గీతావళి పత్రి సత్యవతి 6-15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం - కంసవధ (హరికథ) యు. సరోజినీ కుమారి 7 తెలుగున వా. 7-15 కంసవధ (హరికథ) 7-30 చిన్మయలహరి 8 డొక్కా శ్రీరామమూర్తి (గా) ఎస్. పి. హెచ్. కృష్ణమాచార్యులు (వ) కె. హనుమంతరావు (న్యు) 9 ఆంగ్లము వా. 9-15 గీతావళి పత్రి సత్యవతి 9-30 భాగవతకృష్ణుడు, భారతకృష్ణుడు (పాత్రి పరిశీలన) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, కోరాడ రామకృష్ణయ్య. 9.45 వాద్య సంగీతం (రి) 10 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా. 7 30 (రి) 8 ఆంగ్లమున వా. 8-15 ఎం. నీలకంఠయ్యర్.

మ॥ 1 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2 తమిళ వా. మ॥ 2-30 తిరుచి పలె మనకొల్ రంగరాజన్ (గా) టి. ఆర్. పాప (వ) కల్పాతి రామనాథన్ (మృ) 4 బి పలె 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

5-30 ఎస్. లక్ష్మీనారాయణ 5 6 ఆంగ్లమున వా. 6-15 క్రీడా సమీక్ష (ఆం) 6-25 ఆర్. పట్టమ్మాళ్ — వీణ 7-15 తమిళమున వా. 7-30 (రి) 7-45 కె. ఆర్. లక్ష్మి 8-30 బి పలె 9 ఆంగ్ల వా॥ 9-15 ఎం. ఎస్. రాజగోపాలయ్యర్ 9.45 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ బి.

ఉ॥ 7 తెలుగు వా॥ 7-15 ఎస్. పి. వసంతకోకిలం (రి) 7-30 పిల్లలకు (త) 8 ఎ పలె 8-15 జైమిని భారతపఠనం (కన్నడం) 8-30 త్యాగరాజు అపురూప కీర్తనలు (వసంతా రాఘవేందర్) 8-45 నాటిక (మలయాళం).

మ॥ 1 ఎ పలె 1-30 ఆంగ్ల వా॥ 1-40 (రి) 1-50 తెలుగు వా॥ 2-20 ఆటవిడుపు 3 ఎ పలె 4 లలితగానము 4-30 ఎ పలె 6-15 ప్రాంతీయ వా॥ 6-25 లలితగీతం. సీతి, అనసూయ (ఎటు కేగనుతల్లి - అనిసెట్టి సుబ్బారావు) 6-30 కంసవధ (హరికథ) 7 తెలుగు వా॥ 7-15 హరికథ 7-30 ఎ పలె 7-34 శ్రోతల పరిదయం (త) 8 ఎ పలె 8-30 మణికృష్ణమూర్తి 9 ఎ పలె 9-30 రసమయ (విజయవాడ రిలే) 9-45 స్వరతరంగిణి: (కూర్పు నిర్వహణ: ఈమనిశంకరశాస్త్రి) 10 (రి) 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగు వా॥ 7-15 రంగప్ప-వేణువు 7-30 గీతావళి 7-45 కృష్ణభిజన్ 8 ఆంగ్ల వా॥ 8-15 హిందీ వా॥ 8-30 భయూల్ 8-45 తుమ్రీ, ఘజల్ 9 ఆవో బచ్చో 9-45 బాలవినోదం.

మ॥ 12-30 (రి) 12-50 మరాటీ వా॥ 1 భయూల్ 1.30 భక్త్యంజలి (రి) 1-50 తెలుగు వా॥

సా॥ 5-30 భయూల్ 5-45 తుమ్రీ ఘజల్ 6 మరాటీ కార్యక్రమం 6-30 తుమ్రీ (రి) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గీతావళి 7 తెలుగు వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడ వా॥ 8 కూచిపుడి పద్ధతి (ప్రసంగం) ఎం. దేవీ ప్రసాదరావు 8-15 పళని విజయలక్ష్మి 9 ఆంగ్ల వా॥ 9-15 ఉర్దూ వా॥ 9-30 విజయవాడ పలె 9-45 పళని విజయలక్ష్మి 10-30 ప్రసార సమాప్తి.

పశ్చిమ గోదావరిజిల్లా పత్రికా రచయితల సంఘ సభ తాడేపల్లిగూడెంలో ఇటీవల జరిగినప్పటి ఫొటో.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ బరంపురం బ్రాంచి ఆఫీసులో ప్రచారక అసిస్టెంట్లు తమ శిక్షణను ముగించిన సందర్భంలో తీసిన ఫోటో.

'నర్సాయపాలెం సంఘటనలపై నివేదిక ప్రకటన అనవసరం'

ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

కర్నూలు ఆగస్టు 19: గుంటూరు జిల్లా నర్సాయపాలెంలో జూలై నెలలో "ప్రజ్యాన్యాయస్థానం" పని చేసిందనే ఆరోపణ గురించి జిల్లా అధికారులు సమర్పించిన నివేదికను ప్రకటించడం అవసరమని ప్రభుత్వం భావించడం లేదు. ఆ ఆరోపణలను గురించి అవధికార విచారణ జరిపించవలసిన అవసరం ఉన్నదని కూడా ప్రభుత్వం భావించడం లేదని ఉపముఖ్య మంత్రి నీలం సంజీవ రెడ్డిగారు నేటి సాయంకాలం ఇక్కడ అన్నారు.

ఆ సంఘటనలను గురించి జిల్లా అధికారులు సమర్పించిన నివేదికను ప్రభుత్వం ప్రకటించి, అవధికార విచారణ జరిపించాలని ఆంధ్రశాసన సభాశాఖ్యాన్యిస్టు పార్టీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లుగారు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఉపముఖ్యమంత్రి పై విషయాలు చెప్పారు.

ప్రభుత్వం ఇదివరకే యీ సంఘటనలను గురించి తీసుకొన్న చర్యలు చాలునని కూడా సంజీవరెడ్డిగారు అన్నారు.

ప్రతిపక్ష పార్టీలవారు ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి వీలుగా శాసన సభ సమావేశత్వరగా జరపాలని వెంకటేశ్వర్లు అన్న విషయం ప్రస్తావిస్తూ అదేమంతి పరిశీలించ దగిన విషయం కాదని ఉపముఖ్య మంత్రి తోసివేసారు. ప్రతిపక్ష పార్టీల వారికి నిజంగా ఆ విషయంలో శ్రద్ధవుంటే వారి సభ్యులు అరెస్టయ్యే విషయంలో ఆసక్తి చూపించి వుండేవారు కారని కూడా సంజీవరెడ్డిగారు చెప్పారు.

(పి. టి. ఐ.)

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టి విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 19: గుంటూరు జిల్లా నర్సాయపాలెంలో ఇటీవల జరిగిన సంఘటనలను గురించి నిష్పాక్షికంగా అవధికారవిచారణ జరిపించాలనీ, ఆ సంఘటనలను విచారించి ఆ జిల్లా అధికారులు వాటిని గురించి ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలను వెంటనే ప్రకటించాలనీ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

ఆ గ్రామంలో "ప్రజా న్యాయస్థానమొకటి" నెలకొల్పబడిందనీ, ప్రజలవద్ద జరిమానాలను వసూలు చెయ్యడానికి దౌర్జన్యం వినియోగించబడిందనీ శాసనసభ్యుడు ప్రకాశం కోటయ్యగారు ఆరోపించారు. పోలీసు అధికారులు వాటినిగురించి దర్యాప్తు జరిపారు.

ఆ గ్రామంలో "ప్రజాన్యాయస్థానం" వంటిదేమీ నెలకొల్పబడలేదని ఆంధ్ర శాసనసభా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి. వెంకటేశ్వరుగారు ఈ నేర ఉదయం అన్నారు. యీ విషయం గురించి ఆయన ఇంకా యిలా చెప్పారు:

"ఆ గ్రామంలో హరిజనులు ఇండ్లను తులపెట్టిన అభియోగాన్ని విచారించడానికిగాను గ్రామ పెద్దల పంచాయతీని ఏర్పాటు చేశారు. ఆ సంఘటనతో సంబంధం వున్నట్లు అనుమానించబడినవారు నష్టపడ్డవారికి పరిహారం ఇవ్వడానికి అంగీకరించారు. ఆ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఆ సంఘటనకు సంబంధించిన రిపోర్టును పోలీసు అధికారులకూ, ఇతర జిల్లా అధికారులకూ పంపించారు. దానితో సంబంధం వున్నట్లు అనుమానించబడిన వ్యక్తులపేర్లుకూడా పోలీసువారికి తెలియజేయబడినవి ఈ వ్యవహారాన్నంతా కోర్టులకు ఈడవకుండానూ, అనుమానించబడిన నేరస్థులు తిరిగి ఇట్టివి చెయ్యకుండా ఉండడానికి వీలుగానూ యీ వ్యవహారమంతా సర్దివెయ్యాలని గ్రామ పెద్దలు సమావేశమయి నిర్ణయించారు. పంచాయతీ సమావేశంలో పాల్గొన్న పెద్దలలో అన్ని పక్షాల వారూ ఉన్నారు. అయిదుగురు పెద్దలలో ముగ్గురు ఏ పార్టీకి చెందనివారున్నారు. ఈ సంఘటనతో సంబంధం వున్నట్లు అనుమానించబడిన ఆ గ్రామం మాజీ మున్సబు పార్టీకి చెందిన వ్యక్తి ఒకరు వారిలో ఉన్నారు. పంచాయతీలు జరపడమనేది ఆంధ్రలోని గ్రామాలన్నింటిలో మామూలుగావున్న ఆచారమే. ఈ సంఘటనకు రాజకీయరంగు పూశారు. ఈ పంచాయతీ జరగడానికి దోహదమిచ్చిన పరిస్థితులను గురించి విచారించి నేరస్థులను గుర్తించడానికిఅనుగుణంగా ప్రభుత్వం చర్యయేమీ తీసుకోలేదు. ఆ గ్రామంలో జరిగిన ఈ సంఘటన కంతటికీ ఇక భూమి గురించి వచ్చిన వివాదం కారణం. ఎవరికీ ఎట్టి అన్యాయం జరగకుండా ఈసంఘటన గురించి నిష్పాక్షికంగా అవధికార విచారణ జరిపించడానికి వీలుగా ఇప్పుడు ఆ గ్రామంలో నియమించబడిన పోలీసు దళాన్ని ఉపసంహరించాలి. ఇంతకు ముందు జిల్లా అధికారులు ఈ సంఘటన గురించి దర్యాప్తు జరిగి సమర్పించిన రిపోర్టులలో ఆ గ్రామంలో "ప్రజా న్యాయస్థానం" ఉన్నదనడానికి తగిన సాక్ష్యాలు కనిపించవు.

(స్వ. వి.)

పంచాయతీ అధ్యక్షుల బర్తరఫ్

కర్నూలు, ఆగస్టు 20: కిరిజళ్ళ తాలూకా పెమ్మూరు పంచాయతీ అధ్యక్షుడు. కె. రామసుబ్బారావ్, మదనపల్లి తాలూకా పెద్దతిప్ప సముద్రం పంచాయతీ అధ్యక్షుడు పి. వేమారెడ్డిగారలు పంచాయతీ అధ్యక్ష పదవులనుంచి తొలగించబడ్డారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీ బోర్డు అధ్యక్షునివద్ద ఉండవలసిన డబ్బు కంటే పంచాయతీకి చెందిన డబ్బు ఎక్కువగా తనవద్ద అట్టిపెట్టుకొన్నట్లు రామసుబ్బారావు గారిపై ఆరోపణ చేయబడింది. వేమారెడ్డిగారివిషయం కూడా ఇట్టి ఆరోపణే చేయబడింది. వీరు ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేదనీ, వసూలు చేసిన సున్నపు పన్నులు పర్చూ లెక్కలు చెప్పలేదని కూడా ఆయనమీద ఆరోపణలో చేయబడినవి.

మహాత్ముని దంతపు విగ్రహం

రష్యాకు-ఇండియా బహూకరణ

మాస్కో, ఆగస్టు 19: భారత ప్రభుత్వపు ఆహార వ్యవసాయశాఖల ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప సోవియట్ వ్యవసాయశాఖామంత్రి ఐవాన్ టెసెక్లోవ్‌కు మహాత్మా గాంధీ దంతపు విగ్రహాన్ని బహూకరించారు. సోవియట్ వ్యవసాయ ప్రదర్శనం సందర్శిస్తున్న శ్రీ కృష్ణప్ప భారతదేశపు బహుమతులుగా చందనంతో చేసిన కేబినెట్టును, ఒక అశోకుని మూర్తిని కూడా సోవియట్ మంత్రికి అందజేశారు.

ఉత్తరప్రదేశ్ వ్యవసాయశాఖా ఉపమంత్రి శ్రీ జె. పి. రావత్, శ్రీ కృష్ణప్ప అంతకుముందు మాస్కోకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న సామూదాయక వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.

ఆంధ్ర పరీక్షల కమిషనర్ కార్యాలయం మార్పు

మదరాసు, ఆగస్టు 20: ఆంధ్ర రాష్ట్రప్రభుత్వ పరీక్షల కమిషనరు ఆఫీసు ప్రస్తుత స్థలమైన నుంగంబాక్కం పాతకాలేజి భవనం (మదరాసు 6) నుండి మాంబ్రాన్ రోడు నెం. 15. గృహమునకు (మదరాసు 18) మార్చబడి సోమవారం 23 వ తేదీనుండి అక్కడ వ్యవహరిస్తుంది. ప్రభుత్వ పరీక్షల కమిషనరు (ఆంధ్ర) కు ఆయన కార్యదర్శికి ఆంధ్ర సెకండరీ విద్యాబోర్డు కార్యదర్శికి ఆంధ్ర ప్రభుత్వ పాఠ్యగ్రంథాలకమిటీ కార్యదర్శికి నుద్దేశింపబడే ఉత్తరాలన్నీ ఇకమీద "నెం 15 మాంబ్రేన్ రోడ్డు, తేనాంపేట పోస్టు మదరాసు 18" అనే చిరునామునకు వ్రాయాలి.

సాంకేతిక ఉపాధ్యాయుల సర్టిఫికెట్

మద్రాసు, ఆగస్టు 19: 1954 జూన్‌లో రిపైజ్డు స్కీముక్రింద జరిగిన సాంకేతిక ఉపాధ్యాయుల సర్టిఫికెట్ పరీక్షలో కృతార్థులైన విద్యార్థుల రిజిస్టర్ నెంబర్లు:

డిప్లొమా కోర్సు

సైదాపేట: 1 టు 4 6 7 8 10 టు 16 18 22.

సర్టిఫికేట్ కోర్సు

సైదాపేట: 23 24 24-ఎ 25 టు 74 76 టు 108 110 111 113 టు 117.

కోజికోడ్: 118 టు 135 137 టు 170 173.

పసుమలై: 175 టు 203 205 టు 215.

అనంతపురం జిల్లా అభివృద్ధి ప్రణాళికలు

జిల్లా అభివృద్ధి, ప్లానింగ్ కమిటీలో కలెక్టర్ వివరణ

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, ఆగస్టు 19: మూడు లక్షల పదిహేను వేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడిన హిందూపురంనుంచి పరిగికి గ్రామీణ విద్యుదీకరణ స్కీముకూ, విద్యారణ్య స్వామి చెరువు పునరుద్ధరణ స్కీముకూ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఉత్తర్వులు వచ్చాయని జిల్లాకలెక్టర్ ఎన్. భగవాన్ దాసు గారు నిన్న ఇక్కడ జరిగిన జిల్లా అభివృద్ధి, ప్లానింగ్ కమిటీ సమావేశంలో వెల్లడించారు.

రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన స్కీములను గురించి ప్రస్తావిస్తూ ప్రతిశాఖ సిఫార్సు చేసిన స్కీములను సూచించారు.

రూ. 1,25,000 లు ఖర్చు అవుతుందని అంచనా వేయబడిన ఎర్రచేలలకు పనికివచ్చే జొన్నలను విడకొట్టే జొన్నల పరిశోధనా కేంద్రం, 80 వేల రూపాయలు అంచనా వేయబడిన ప్రతిపత్తుల అభివృద్ధికి ఉద్దేశించిన అధికప్రతి ఉత్పత్తిస్కీము, 11 లక్షల రూపాయలు అంచనా వేయబడిన పదిలక్షల ఎర్రచేల ప్రాంతాలలో భూసార సంరక్షణ పథకం, (ఈ స్కీముకు సంబంధించిన మొత్తంలో సగం రైతులు విరాళాలుగా ఇవ్వాలి) ప్రారంభించటానికీ, 6 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడిన ఆయిల్ ఇంజనుల, విద్యుత్ మోటార్ల, ట్రాక్టర్ల సరఫరా చేసే స్కీమునూ, రూ. 8,30,000 లు అంచనా వేసిన ధాన్యాల నిల్వకు, మార్కెటింగుకు 11 గిడ్డంగుల నిర్మాణాన్నీ, 40 వేల రూపాయలు ఖర్చుకుఅంచనా వేయబడిన అనంతపురంలో పాడి పరిశ్రమ క్షేత్ర ప్రారంభాన్నీ, రు. 1,50,000 లు అంచనా వేయబడిన కంబళీ ఉత్పత్తిస్కీము ప్రారంభాన్నీ, రు. 12,00,000 లు అంచనా వేయబడిన మంగళూర్ పెంకుల ఉత్పత్తినీ, రు. 1,20,000 లు అంచనా వేయబడిన చేపలక్షేత్రాన్నీ, ప్రతిఫిర్కాలో ఒక పశుగ్రాస కేంద్రాన్ని ప్రారంభించటాన్నీ వ్యవసాయశాఖవారు సూచించారు. ఇతర పెద్ద నీటిపారుదల పథకాలు, గ్రామీణ విద్యుత్ విస్తరణ స్కీములు, తదితరవిషయాలు ఇంకా తయారవుతున్నాయని అన్నారు.

ప్రారంభంలో జిల్లా ప్లానింగ్ ఆఫీసరు ఎస్. నారాయణస్వామిగారు జిల్లా అభివృద్ధి, ప్లానింగ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును చదివారు. రద్దయిన జిల్లా అభివృద్ధి సంఘం బాపతు మిగిలిన రు. 6500/ లు, వ్యవసాయ క్షేత్రానికీ, పశుగ్రాస అభివృద్ధికీ, లేదా కుటీరపరిశ్రమలకూ ఖర్చులకూ, లేదా సంస్థలకూ ఇవ్వటానికి 1953-54లో రకరకాలుగా ఇవ్వబడిన రు. 8000 లు గ్రాంటు కొత్తకమిటీకి లభ్యమయాయిని వివరించారు.

శాసనసభ్యుడు సి. సుబ్బారాయుడుగారు అభివృద్ధిస్కీములకు ఎక్కువ మొత్తాలను కేటాయించాలనీ, పల్లసేలలలో లోతు నీటిపరిశీలక స్కీముల ఆవశ్యకతనూ వివరించారు. ఎస్. నారాయణప్పగారు గ్రామీణ నీటిసరఫరా పథకాలను అమలుజరపాలన్నారు. శ్రీ శాంతిప్పగారు ప్రసంగిస్తూ హరిజనుల అభివృద్ధికి ఎక్కువ సంక్షేమ పథకాలను అమలుపర్చాలన్నారు. టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు మాటలాడుతూ ఇరిగేషన్, గ్రామీణ విద్యుత్ విస్తరణ స్కీములకు ప్రాధాన్యతిఇవ్వాలని వాదించారు.

ఎస్. శివశంకర్, ఎస్. హరిదాసు, కల్లూరు సుబ్బారావు, ఏ. చిదంబర రెడ్డి, జి. ఆర్. లింగం, సి. ఎమ్. రంగారెడ్డి, పి. వి. చౌదరి, జి. వెంకటరెడ్డి, ఎమ్. శంకరనారాయణుస్వ, టి. వంజిరెడ్డి, శ్రీమతి ఎన్. ప్రమీల భిగవాన్ దాస్, డాక్టరు శ్రీమతి యశోదమ్మగారలను, సాంఘిక సంక్షేమ విస్తరణ కార్యక్రమాలసంఘ కన్వీనర్ నూ జిల్లా అభివృద్ధి, ప్లానింగ్ కమిటీని కోఆప్టు చేసుకున్నారు.

జిల్లా అభివృద్ధి, ప్లానింగ్ కమిటీసభ నిన్న జిల్లా కలెక్టరు ఎన్. భగవాన్ దాస్ గారి అధ్యక్షతన కలెక్టరు కార్యాలయంలో జరిగింది. వెంటనే అమలు జరుపవలసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన స్కీములను గురించి పరిశీలించారు.

స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను గురించి కలెక్టరు వివరిస్తూ 1953-54లో కేటాయించబడిన రు. 1,06,000 లలో రు 78,000 లు ఖర్చు చేయబడిందనీ, ప్రస్తుత సంవత్సరానికి రు 1,36,000లు గ్రాంటు చేయబడిందనీ, ఇందులో సగం మొత్తం గ్రామీణ నీటి సరఫరా స్కీములకు ఉద్దేశించబడిందనీ అన్నారు. ఈ స్కీము క్రింద ఏ అభివృద్ధి స్కీమైనా రాష్ట్రం రు 10, 000 లకు మించి సబ్సిడీ ఇవ్వదనీ, అందువల్ల, 5 వేల రూపాయలకు లోపుగా ఖర్చుఅయే పనులనే తాము సిఫార్సు చేయటానికి సుముఖులమనీ చెప్పారు ఈఖర్చులో సగం ప్రజలు విరాళంగా ఇవ్వవలసి ఉంటుందన్నారు.

జిల్లాలో రెండు జాతీయ విశాల కేంద్రాలకుగాను రెండు ప్రాంతాలు తీసుకోబడాయనీ, పనులకుగాను ప్రతి ప్రాంతానికీ రు 84 1000 లు, ఆ ప్రాంతాలలో చిన్ననీటి పారుదల స్కీముల అమలు జరపటానికి రైతులకు రు 16, 000 లు అప్పుగా ఇవ్వటానికీ మంజూరైందన్నారు. గ్రామ రోడ్డు అభివృద్ధి సహకార స్కీములకు రు 28,00 లు గ్రాంటు జిల్లాకు వచ్చిందనీ, ప్రతిసామాజిక సంక్షేమ విస్తరణ కార్యక్రమాల అమలుకు రు 30, 000 లు, దాదాపు 2 లక్షల రూపాయలు జాతీయ నీటి సరఫరా పారిశుద్ధ్య స్కీముల క్రింద, ప్రత్యేక చిన్ననీటి పారుదల పనులక్రింద 2 లక్షల రూపాయలు, అదేమొత్తం మైనర్ ఇరిగేషన్ సిబ్బందీ అమలు పర్చవలసిన ప్రణాళికలకు గ్రాంటులుగా జిల్లాకు వచ్చాయనీ వివరించారు.

కైకలూరు సమాజ వికాస కేంద్రం

కాంగ్రెసు కార్యకర్తల అభ్యర్థన

కైకలూరు, ఆగస్టు 15: కైకలూరు తాలూకాలో సమాజ వికాస కేంద్రాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు తీర్మానించారు.

వడుపు నరసింహమూర్తిగారి అధ్యక్షతన నిన్న కైకలూరులో కార్యకర్తల సమావేశం జరిగింది. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు బంజర్ల పంపిణీ విషయంలో కాంగ్రెసు కార్యకర్తలు చేయవలసిన కార్యక్రమాన్ని వివరించారు. నూదాబత్తుల వీరవెంకట్రావు, తమ్మబత్తుల తిమ్మనర్సయ్య, పొన్నాడ శ్రీరామచంద్రుడుగారలు చర్చలలో పాల్గొన్నారు.

కౌలేటిసీను భూములకు రైతులకు హక్కు ఇచ్చే విషయం పరిశీలించబడుతుందని, ప్రస్తుతం రైతులకు రెండు వంతులు, ఇంజనుదారులకు ఒక వంతు పంట యిచ్చే ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకాలో బంజర్ల పంపిణీ విషయంలో బీదరైతులకు సహాయపడటానికి వడుపు నరసింహమూర్తి, పొన్నాడ శ్రీరామచంద్రుడు, నూదాబత్తుల వీరవెంకట్రావు, నుండా వెంకటరెడ్డి, దుట్టా శేంభయ్య, వారగాని రామయ్య, షేక్ మొహిద్దీన్ గారలతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

లారీ ప్రమాదం ఒకని మరణం

చిత్తూరు, ఆగస్టు 19: చిత్తూరు-బెంగళూరు రోడ్డులో చిత్తూరుకు 6 వ మైలువద్ద 15 లేదీ ఉదయం మదరాసు నుంచి మదనపల్లికివెళ్ళు లారీకి ప్రమాదం సంభవించినదని తెలియ (18 వలె నయబ్సులు రాము చంద్రుడుగారు) తెలియచేశారు. ఈ లారీ ఒకటి ... పల్టీ కొట్టగా ... పాలెంగారు ప్రయాణం అయినట్లు తెలియవచ్చింది. ఆయన ... కలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కూడా తెలియవచ్చింది. (స్వ. వి.)

అకాలీ దళం నుంచి రాజీనామాలు

కాంగ్రెసులో 40 మంది ప్రతినిధుల చేరిక

పాటియాలా, ఆగస్టు 19: పెప్సూ అకాలీదళం ప్రతినిధులు నలభైమంది అకాలీదళానికి రాజీనామా యిచ్చి కాంగ్రెసులో చేరారు. ఈ పెప్సూ ప్రభుత్వముంత్రులు ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో ఉన్న సునంలో నిన్న ఏర్పాటు చేసిన సందర్భంలో శిరోమణి రియాసీ అకాలీదళం మాజీ ఉపాధ్యక్షుడు ఛాన్దర్, భగవన్ సింగ్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ నలభైమంది ప్రతినిధులలోను ప్రతి ఒక్కరూ 250 మంది ప్రాథమిక సభ్యులను ప్రతినిధులు.

పెప్సూలో సాధారణ ఎన్నికలు ముగిసిన పిదప అకాలీ దళంలోని విభేదాలను ఇది సూచిస్తున్నదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

సునం అకాలీదళం ప్రెసిడెంట్ జతేదార్ పరాసింగ్ ప్రతికా విలేఖరులతో మాట్లాడుతూ, మాస్టర్ తారాసింగ్ ముఖ్యరాజకీయాలతో వారికి విసుగుపుట్టిందనీ, ప్రధానిజెవహర్లాలు అండగా నిలిచి పని చేస్తేనే భారతదేశానికి గతి ఉందని కాంగ్రెసు సంస్థను బలపరచాలని వారు నిర్ణయించుకున్నారనీ అన్నారు.

కల్నల్ రఘుబీర్ సింగు ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ వారిని అభినందించారు. సంకుచిత దృక్పథాలకు స్థానం ఇవ్వరాదనీ, విశాల మనస్కతతోనలవరచుకోవాలని శ్రీ రఘుబీర్ అన్నారు.

ఈ ప్రకటన చాలా ఆనందం కలుగచేసింది.

భవానీమ